
ఒక వ్యక్తి తలుచుకుంటే...

## అద్భుతాలు సృష్టించవచ్చు

సర్ ఆర్థర్ కాటన్ ముందుచూపు మరువలేనిది కాటన్ జయంతి సందర్భంగా చంద్రబాబు నివాళులు



2


కలం నిఘా


WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 16 మే 2025

సంపుటి: 15, సంచిక: 39, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

2

భారత్‌లో ఆపిల్ ప్లాంట్లపై...

## ట్రంప్ అభ్యంతరం

ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌తో ట్రంప్ సమావేశం

# సుప్రీం అధికారాలపై...
# రాష్ట్రపతికి అనుమానాలు!

### రాష్ట్రపతి గవర్నర్లను ఆదేశించడంపై ప్రశ్నల పరంపర



- రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఉందా
- లేనిపక్షంలో ఈ అధికారం మీకెవరు ఇచ్చారు
- రాష్ట్రపతి, గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- రాజ్యాంగ ధర్మాసనం సమాధానంపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ మే15 (నిఘా న్యూస్):** తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పు సందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పి పంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు ఖచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడిరచింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ ..మిగతా 2లో



పాకిస్థాన్ అణ్వాయుధాలపై...

## అంతర్జాతీయ సంస్థల
## నిఘా అవసరం

### సాయుధ దళాల పోరాట సంసిద్ధతపై సమీక్ష సైనిక బలగాలతో ముచ్చటించిన రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్

**న్యూఢిల్లీ మే 15 (నిఘా న్యూస్):** పాకిస్థాన్ అణు బెదిరింపులకు బెదిరేది లేదని భారత్ స్పష్టం చేసిందని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్థాన్‌లో అణ్వాయుధాల భద్రతపై అనుమానం ఉందన్న ఆయన, వాటిపై అంతర్జాతీయ సంస్థల నిఘా అవసరమని తెలిపారు. ఆదేశ పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఖచ్చితత్వంతో ధ్వంసం చేసి ముష్కర మూకలకు భారత్ తగిన గుణపాఠం చెప్పిందని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ ..మిగతా 2లో



గచ్చిబౌలి భూముల్లో

## పర్యావరణాన్ని కాపాడండి

జూలై 23 కల్లా ఆ ప్రాంతంలో పచ్చదనం పెరగాలి

### లేనిపక్షంలో సిఎస్‌తో సహా కార్యదర్శులపై చర్యలు తప్పవు సుప్రీం ప్రధాన న్యాయమూర్తి ఆగ్రహం

**న్యూఢిల్లీ మే 15 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సమీపంలోని భూముల్లో చెట్లను నరికివేడంతో విద్యార్థులు ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. చెట్లను నరికివేయొద్దని జేసీబీలకు అడ్డంగా వెళ్లి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు విద్యార్థులకు మధ్య తీవ్ర వివాధం నెలకొంది. అప్పుడు పోలీసులు విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీంతో ఈ వివాదం రాజకీయంగా కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే ఐటీపార్క్ అభివృద్ధి కోసం చెట్లను నరికి వేయండం సరికాదని కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతను ఆపేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్లపై తాజాగా మరోసారి సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ..మిగతా 2లో



కాళేశ్వరంలో పుష్కర స్నానమాచరించిన

## సీఎం రేవంత్

బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదలయ్యాయి

**కాళేశ్వరం మే 15 (నిఘా న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం ..మిగతా 2లో

## ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలు

తక్షణమే చెల్లించి జూనియర్ కళాశాలలను ఆదుకోండి సిఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ



**హైదరాబాద్ మే15 (నిఘా న్యూస్):** తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ.8 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. బకాయిలు చెల్లించకపోవడంతో ..మిగతా 2లో

ఈనెల 17 నుంచి

## మెట్రో రైళ్లలో ఛార్జీలు పెంపు

కనీస ఛార్జీ రూ.10 నుంచి రూ.12కు గరిష్ఠ ఛార్జ్ రూ.60 నుంచి రూ.75కు పెంపు



2






## ఆడ బిడ్డలను అవమానించిన ప్రభుత్వం

తెలంగాణ మహిళలతో కాళ్ళు కడిగిస్తారా ఆడబిడ్డల ఆత్మ అభిమానాన్ని అందాల పోటీలో తాకట్టు పెడతారా వీరవనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు అవమానం లిముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాల్సిందే..? బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య గౌడ్

2

మహిళలకు మొండిచేయి చూపుతున్న

## కాంగ్రెస్

కాంగ్రెస్‌లో పదవులు ఎవరు ఇస్తారో అర్థం కావడం లేదు

కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతారావు



**హైదరాబాద్ మే 15 (నిఘా న్యూస్):** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యం' అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సొంత పార్టీ మహిళా నేతలనే పట్టించుకోవడం ..మిగతా 2లో



ఏపీలో 19 ప్రాజెక్టులకు

## ఎస్ఐపీబీ ఆమోదం

35 వేల ఉద్యోగ అవకాశాలు

పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2



## ముగ్గురు కూతుళ్లతో చెరువులో దూకిన తల్లి

**తల్లి కూతురు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం**

హైదరాబాద్ మే 15 (నిఘా న్యూస్): మేడ్చల్ జిల్లా మేడిపల్లి పరిధిలోని నారపల్లిలో విషాదం జరిగింది. భర్త మీద కోపంతో ఓ తల్లి ముగ్గురు కూతుళ్లతో కలిసి చెరువులో దూకింది. స్థానికులు వారిని కాపాడేందుకు ప్రయత్నించగా అప్పటికే తల్లి సుజాత (32), కుమార్తె వర్షిణి(6) మృతి చెందారు. మరో ఇద్దరు కూతుళ్లను రక్షించారు. వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

## భారత్‌లో ఆపిల్ ప్లాంట్లపై... ట్రంప్ అభ్యంతరం

**ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌తో ట్రంప్ సమావేశం**



న్యూఢిల్లీ మే 15 (నిఘా న్యూస్): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఖతార్ పర్యటనలో ఉన్న ఆయన పలువురు వ్యాపారవేత్తలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌తో మాట్లాడుతూ భారతదేశంలో ఆపిల్ కంపెనీ పెట్టాల్సిన అవసరం లేదు. మీరు భారతదేశంలో నిర్మిం చడం ఇష్టం లేదు" అని అన్నారు. 'భారతదేశం తమను తాము చూసుకోగలదు. వారు బాగా పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఖతార్ రాజధాని దోహాలో జరిగిన వ్యాపార కార్యక్రమంలో ట్రంప్ తనకు టిమ్ కుక్‌తో చిన్న సమస్య ఉందని అన్నారు. మీరు భారతదేశం అంతటా ఆపిల్ కంపెనీ పెడుతున్నట్లు విన్నాను. భారత్‌లో నిర్మించాలని నేను కోరుకోవడం లేదు. ఎందుకంటే భారత్ ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో ఒకటి, కాబట్టి భారతదేశంలో అమ్మడం చాలా కష్టం" అని ట్రంప్ టిమ్ కుక్‌తో అన్నారు. తాను మాట్లాడిన తర్వాత ఆపిల్ అమెరికాలో తన ఉత్పత్తిని పెంచుతుందని ట్రంప్ చెప్పారు. భారత్‌పై అమెరికా ప్రతీకార సుంకాలు విధిస్తాని బెదిరించిన కొన్ని రోజుల తర్వాత ట్రంప్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. ఇదే కాకుండా, ట్రంప్ మాట్లాడుతూ భారత్ అమెరికా వస్తువులపై ఎలాంటి సుంకాలు లేకుండా డీల్ ఆఫర్ చేసిందని అన్నారు. అయితే, భారత్ ఇలాంటి ఆఫర్‌పై ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రపంచ వ్యాప్తంగా ఐ ఫోన్లు, మాక్‌బుక్‌లను ఉత్పత్తి చేసే ఆపిల్ సంస్థ అమెరికాలో ఉత్పత్తిని విస్తరిస్తుందని అమెరికా అధ్యక్షుడు అన్నారు. చైనా నుంచి భారత్‌కి వస్తున్న ఆపిల్, భారత్‌లో వేగంగా ఉత్పత్తిని విస్తరించాలని అను కుంటున్న సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ప్రస్తుతం, భారత్‌లో ఆపిల్‌కి మూడు ప్లాంట్లు ఉన్నాయి. రెండు తమిళనాడులో ఒకటి కర్ణాటకలో ఉంది. వీటిలో ఒకదానిని ఫాక్స్ కాన్ నిర్వహిస్తుండగా, మిగిలిన రెండింటిని టాటా గ్రూప్ నిర్వహి స్తోంది. మరో రెండు ఆపిల్ ప్లాంట్లు నిర్మించే దశలో ఉన్నాయి. మార్చితో ముగిసిన చివరి ఆర్థిక సంవత్సరంలో, ఆపిల్ భారత దేశంలో %వి%22 బిలియన్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది, ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఉత్పత్తిలో 60 శాతం పెరుగుదల.

## ఒక వ్యక్తి తలుచుకుంటే... అద్భుతాలు సృష్టించవచ్చు

అమరావతి మే15 (నిఘా న్యూస్): సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు నిర్మించి, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికి సర్ ఆర్థర్ కాటన్ చేసిన కృషిని ఎవరూ మర్చిపోలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సర్‌ఆర్థర్ కాటన్ జయంతి సందర్భంగా మహానుభావుని స్మృతికి నివాళులు అర్పించిన చంద్రబాబు. ఈ సందర్భంగా ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. ఒక వ్యక్తి తలుచుకుంటే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో కాటన్ మహాశయుడు రుజువు చేశారని ప్రశంసించారు. రాజమహేంద్రవరంలో 1852లో గోదావరి నదిపై ధవళేశ్వరం బ్రిడ్జిని ఇంజినీర్ సర్ అర్థర్ కాటన్ నిర్మించారు.

## మహిళలకు మొండిచేయి చూపుతున్న కాంగ్రెస్

లేదా అంటే అవునన్న సమాధానమే వినిపిస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతారావు మాట కూడా ఇదే. పార్టీ కోసం కష్టపడిన వారి కోసం కాకుండా అయినవారికి, కావాల్సిన వారికి మాత్రమే పదవులను కట్ట బెడుతున్నారని ఆమె ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ మహిళలకు అన్యాయం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. పార్టీలోని పరిస్థితులపై సునీతారావు గురువారం మరోసారి ఘాటుగా స్పందించారు. నన్ను నమ్మిన వాళ్లకి ఆలస్యమైనా పదవులు దక్కుతాయి. అందుకు అద్దంకి దయాకరే ఉదాహరణ. ప్రతి ఒక్కరినీ న్యాయం చేస్తా" అన్న రేవంత్ రెడ్డి మాటలను ఉత్తిత్తి మాటలే అని నిరూపించారు. పార్టీ కోసం కష్టపడే వారికి కాంగ్రెస్ మొండిచేయి చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదు, సహకరించడం లేదని, మరోవైపు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఏమో తనను టార్గెట్ చేస్తున్నారని సునీతారావు ఆరోపించారు. ముందుగా మహిళలు 30 మందికి పదవులు ఇస్తామన్నారని, కానీ ఇప్పుడు ఇద్దరితో సరిపెడుతున్నారని వ్యాఖ్యానించారు. తనపై ఎలాంటి చర్యలు తీసుకున్నా ఆ తర్వాత ఏం చేయాలో తనకు ఒక క్లారిటీ ఉందని ఆమె పేర్కొన్నారు.

"పదవుల విషయంలో సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేష్ ఇద్దరూ కూడా స్పష్టత ఇవ్వట్లేదు. సీఎం రేవంత్‌ను అడిగితే పీసీసీని అడిగి పదవులు తీసుకోవాలని అంటున్నారు. పీసీసీని అడిగితేనేమో సీఎం రేవంత్‌తో మాట్లాడాలి, ఏ పదవి గురించి అయినా ఆయనను అడగాలి అంటున్నారు. మరి ఇక్కడ పదవులు మాకు ఎవరు ఇవ్వట్లేదో అర్థం కావట్లేదు. వీటిని సీఎం ఇస్తారా, పీసీసీ ఇస్తారా అనేది పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పాలి. అందుకోసమే ఆమెతో మాట్లాడే అవకాశం కోసం ఎదురుచూస్తున్నాం అని తెలిపారామే.

పార్టీ కోసం కష్టపడిన వారి కన్నా కండవాలు మార్చిన వారికే పదవులు ఇస్తున్నారని సునీతారావు ఆరోపించారు. ఇందుకు ఉదాహరణగా విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడాన్ని చూపారు. కాంగ్రెస్ పార్టీ కోసం విజయశాంతి ఏం చేసింది. ఎప్పుడైనా జెండా పట్టి ర్యాలీ చేసిందా పార్టీ బలోపేతం కోసం ప్రయత్నించిందా? కాని ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఎలా ఇచ్చారని సునీతారావు ప్రశ్నించారు. అదే విధంగా పార్టీ పదవులు ఉంటే, ప్రభుత్వంలో ఉండవు. ప్రభుత్వంలో ఉంటే పార్టీలో పదవులు ఉండవన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీగా, పీసీసీ చీఫ్‌గా ఎలా ఉంటున్నారన్న ప్రశ్న కూడా కాంగ్రెస్ మహిళా నేతల నుంచి గట్టిగా వినిపిస్తోంది.

# సుప్రీం అధికారాలపై... రాష్ట్రపతికి అనుమానాలు!

మొదటి పేజీ తరువాయి...

దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి. ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా, ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా. ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించుకునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా? గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా సుప్రీంకోర్టులోని ఏదైనా బెంచ్ ముందుగా ఒక కేసుకు గణనీయమైన రాజ్యాంగ వివరణ అవసరమా అని నిర్ణయించి దానిని ఆర్టికల్ 145(3) ప్రకారం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా, ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం సబబేనా, ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా అంటూ ప్రశ్నలు సంధించారు. కాగా, రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లు సమాచారం. గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జత చేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టంచేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

# పాకిస్థాన్ అణ్వాయుధాలపై అంతర్జాతీయ సంస్థల నిఘా అవసరం

మొదటి పేజీ తరువాయి...

తర్వాత తొలిసారి రక్షణమంత్రి జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. అమరులైన సైనికులకు రాజ్‌నాథ్‌సింగ్ శ్రీనగర్‌లో నివాళులర్పించారు.

**సాయుధ దళాల పోరాట సంసిద్ధతపై సమీక్ష**

సైనిక బలగాలతో ముచ్చటించిన రక్షణమంత్రి, ఆపరేషన్ సిందూర్ విజయంపై సైన్యాన్ని ప్రశంసించారు. సైనిక ఉన్నతాధికారులను కలిసి భద్రతా పరిస్థితిని, సాయుధ దళాల పోరాట సంసిద్ధతను సమీక్షించారు. బాదామీ బాఘ్ కంటోన్మెంట్ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కలిసి భారత్ తుక్కుచేసిన పాక్ డ్రోన్లు, క్షిపణుల శకలాలను పరిశీలించారు.

**'తద్వారా దేశ ప్రజలను విడదీయాలని చూశారు.**

బాదామీ బాఘ్ కంటోన్మెంట్‌లో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. పహల్గాంలో మతం అడిగి మరీ పర్యటకులను చంపారనీ తద్వారా దేశ ప్రజలను విడదీయాలని చూశారని తెలిపారు. ముష్కరుల దుశ్చర్యలకు ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రస్థావరాలపై దాడులు చేసి వారిని తుదముట్టించిన భారత సైనికుల పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసిందని ప్రశంసించారు. ఇకపై ఉగ్ర దాడులను దేశంపై యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోదీ చెప్పారన్న రక్షణమంత్రి, మనం దాడి చేసిన తీరును శత్రువు ఎప్పటికీ మరువదని తెలిపారు. 'పాకిస్థాన్ అణు బెదిరింపులకు భారత్ భయపడదు. భారత్‌పై అణు దాడి చేస్తామంటూ పాకిస్థాన్ చేసిన బెదిరింపులను యావత్ ప్రపంచం అనేకసార్లు చూసింది. ఇప్పుడు శ్రీనగర్ సాక్షిగా నేను ప్రపంచాన్ని అడగాలనుకుంటున్నాను. ఒక బాధ్యతారహితమైన దుర్మార్గపు దేశపు చేతుల్లో అణ్వాయుధాలు సురక్షితంగా ఉంటాయా, పాకిస్థాన్ అణ్వాయుధాలను అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలోకి తీసుకోవాలని నేను కోరుతున్నాను' అని రాజ్‌నాథ్ చెప్పారు. బాదామీ బాఘ్ కంటోన్మెంట్ వద్ద సైనికులతో కలిసి రాజ్‌నాథ్‌సింగ్, ఒమర్ అబ్దుల్లా, మనోజ్ సిన్హా భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.

## కాళేశ్వరంలో పుష్కర స్నానమాచరించిన సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి...

సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు సరస్వతీనది పుష్కరస్నానమాచరించారు. అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదలయ్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. ఇవాళ వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు.

**సరస్వతి నవరత్న మాల హారతి**

ప్రతిరోజూ సరస్వతి ఘాట్‌లో సాయంత్రం 6.45 నుంచి 7.35 గంటల వరకు సరస్వతి నవరత్న మాల హారతి ఉంటుంది. దీంతోపాటు కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. భక్తులు రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలికంగా టెంట్ సిటీని నిర్మించారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ఘాట్ల నిర్మాణం, రహదారి మరమ్మతులు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసింది. ప్రతిరోజు సగటున లక్షన్నర మంది వస్తారని దేవాదాయశాఖ అంచనా వేసింది.

# ఏపీలో 19 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం

**35 వేల ఉద్యోగ అవకాశాలు**

**పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు**

**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



అమరావతి మే 15 (నిఘా న్యూస్): రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు పడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం పాలసీలతో పెట్టుబడులకు దేశ, విదేశీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ఆరు ఎస్ఐపీబీల్లో 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఒప్పందాలు చేసుకున్న సంస్థల పనుల పురోగతిపై డాష్ బోర్డు ద్వారా పర్యవేక్షణ జరగాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 6వ ఎస్ఐపీబీ సమావేశం ముగిసింది. 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులకు సమావేశంలో ఆమోదం లభించింది. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలకు సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలు ముందుకువచ్చాయి. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకొచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు సంబంధించి ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్రస్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టూరిజం సెక్టార్‌లో హోటళ్లు, గదుల కొరత ఉందన్న ముఖ్యమంత్రి.. పెద్దఎత్తున హోటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుందని వ్యాఖ్యానించారు. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారని వెల్లడించారు.

## ఈనెల 17 నుంచి మెట్రో రైళ్లలో ఛార్జీలు పెంపు

**కనీస ఛార్జీ రూ.10 నుంచి రూ.12కు**

**గరిష్ఠ ఛార్జి రూ.60 నుంచి రూ.75కు పెంపు**



హైదరాబాద్ మే 15 (నిఘా న్యూస్): మెట్రో ఛార్జీలను పెంచుతూ హైదరాబాద్ మెట్రో రైల్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. పెంచిన ఛార్జీలను ఈనెల 17వ తేదీ నుంచి అమలు చేయబోతున్నట్లు స్పష్టం చేసింది. గతంలో ఉన్న కనిష్ఠ టికెట్ ధర రూ. 10 నుంచి రూ.12, గరిష్ఠ టికెట్ ధర రూ. 60 నుంచి రూ. 75గా నిర్ణయించారు. సవరించిన మెట్రో ఛార్జీలను కిలో మీటర్ల వారీగా పెంచుతున్నట్లు మెట్రో అధికారులు ప్రకటించారు. ఛార్జీల సవరణకు ప్రయాణికులు సహకరించాలని హైదరాబాద్ మెట్రో యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

భారీగా వ్యత్యాసం : నిర్వహణ భారంగా మారుతోందని, ఛార్జీలు పెంచక తప్పడం లేదని హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ప్రకటించింది. గత కొంతకాలంగా ఛార్జీలకు, నిర్వహణ వ్యయానికి మధ్య వ్యత్యాసం భారీగా ఉన్నప్పటికీ కొనసాగించామని, ఇక తప్పనిసరి పరిస్థితుల్లో ఛార్జీలను పెంచాల్సి వచ్చిందని తెలిపింది. పెంచిన ఛార్జీలను 17వ తేదీ(శనివారం) నుంచి అమలు చేయబోతున్నట్లు అధికారులు వెల్లడించారు.

కిలో మీటర్ల ఆధారంగా : గతంలో ప్రారంభ ధర రూ.10 ఉండగా దాన్ని రూ.12కు పెంచారు. గతంలో గరిష్ఠ ధర రూ.60 ఉండగా, దాన్ని రూ.75కు పెంచినట్లు యాజమాన్యం పేర్కొంది. ఫేర్ ఫిక్సేషన్ ఛార్జీలు (ఎఫ్ఎస్‌సీ)లు కిలో మీటర్ల ఆధారంగా పెంచినట్లు అధికారులు తెలిపారు. రెండు కిలో మీటర్ల వరకు రూ.12 ఛార్జీని ఖరారు చేశారు. సవరించిన మెట్రో ఛార్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

మొదటి 2 స్టాపుల వరకు రూ.12 ఛార్జి
2 నుంచి 4 స్టాపుల వరకు రూ.18 ఛార్జి
4 నుంచి 6 స్టాపుల వరకు రూ.30 ఛార్జి
6 నుంచి 9 స్టాపుల వరకు రూ.40 ఛార్జి
9 నుంచి 12 స్టాపుల వరకు రూ.50 ఛార్జి
12 నుంచి 15 స్టాపుల వరకు రూ.55 ఛార్జి
15 నుంచి 18 స్టాపుల వరకు రూ.60 ఛార్జి
18 నుంచి 21 స్టాపుల వరకు రూ.66 ఛార్జి
21 నుంచి 24 స్టాపుల వరకు రూ.70 ఛార్జి


సహకరించాలని కోరుతూ : నిరంతరం తమకు మద్దతుగా నిలుస్తున్న ప్రయాణికులకు మెట్రో యాజమాన్యం మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ మెట్రో రైల్ సర్వీసులను అందరికీ అందుబాటులో ఉండేలా కొనసాగించడానికి, మరింత నాణ్యతను మెరుగుపర్చడానికి కీలకంగా తోడ్పడనున్న ఈ ఛార్జీల సవరణకు సహకరించాలని కోరింది.

## ఆడ బిడ్డలను అవమానించిన ప్రభుత్వం

చేవెళ్ల మే 15 (నిఘా న్యూస్): వీరవనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య గౌడ్ మండిపడ్డారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్ళను తెలంగాణ్ మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించడం సరికాదన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ అభిమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరీమణుల పాదాల దగ్గర పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. విదేశీ అందగత్తెలకు తమ కాళ్లు కడిగి రుమాలతో తుడిపించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఈ చర్య మహిళలకే కాదు తెలంగాణ సమాజానికి జరిగిన అవమానమని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాలు కడిగించడం, తుడిపించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని, తెలంగాణ గర్వించే సమ్మక్క, సారక్క పుట్టిన ప్రాంతంలో ఇలాంటి అవమానం జరగడం బాధాకరమన్నారు. యావత్ మహిళా లోకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వనితల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

## ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలు

మొదటి పేజీ తరువాయి...



ప్రైవేటు కళాశాలలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడ్డాయి. కొన్ని కాలేజీలు ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలు పేరుకు పోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడటం ప్రారంభించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్లుతున్నాయని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టుకుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

## గచ్చిబౌలి భూముల్లో పర్యావరణాన్ని కాపాడండి

మొదటి పేజీ తరువాయి...



ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బుల్డోజర్లు తీసుకొచ్చి చెట్లను నరికారు. అధికారులు సమర్థించుకునే ప్రయత్నం చేయొద్దని కోర్టు వ్యాఖ్యానించింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. జూలై 23 కల్లా ఆ ప్రాంతంలో పర్యావరణాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని కోర్టు తెలిపింది. కోర్టు ఆదేశాలను పాటించకపోతే సీఎస్ సహా కార్యదర్శులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కోర్టు హెచ్చరించింది. తదరుపరి విచారణను జూలై 23కు వాయిదా వేసింది. అలాగే విద్యార్థులపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన కేసుల విషయంలో ప్రత్యేకంగా మరో పిటీషన్‌ను దాఖలు చేయాలని, ఈ కేసులో కలపకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. గత విచారణ సందర్భంగా పర్యావరణ వన్యప్రాణుల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెబుతూ నాలుగు వారాల్లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు యథాస్థితి కొనసాగించాలని పేర్కొంది. ఈలోగా ఒక్క చెట్టు కూడా నరకడానికి ఒప్పుకోమని స్పష్టం చేసింది. గత విచారణ సందర్భంగా వందల ఎకరాలను ఎలా పునరుద్ధరణ చేస్తారో చెప్పాలంది. ఈ క్రమంలో గత విచారణ సందర్భంగా కంచ గచ్చిబౌలి భూముల గురించి సుప్రీం కోర్టుకు సీఈసీ మధ్యంతర నివేదికను అందజేసింది.

# దేశవ్యాప్త సమ్మెకు డిబిఎఫ్ మద్దతు

## మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం



**హనుమకొండ, మే15(నిఘా న్యూస్):** జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో దళిత, గిరిజనులు పాల్గొనాలని,మనువాద కార్పొరేట్ విధానాలను అమలు చేస్తున్న ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి విధానాలపై ఐక్యంగా ఉద్యమించి భారత రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకుందామని,20న జరిగే సమ్మెకు దళిత బహుజన ఫ్రంట్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు.గురువారం హనుమకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో చుంచు రాజేందర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ బద్ధంగా కల్పించిన హక్కులకు కూడా రక్షణ కరువైందన్నారు. 11ఏళ్ల మనువాద బిజెపి విధానాలు అట్టడుగు పేదల జీవితాలను మరింతగా దుర్భరం చేశాయన్నారు. దేశంలో 200మంది కోటీశ్వరులు ఆస్తులు దేశంలో 40శాతం మంది ప్రజల ఆస్థితో సమానమైందన్నారు. మరో వైపున 40కోట్ల మంది మన భారతీయులు దారిద్ర్యరేఖకు దిగువన వున్నారని చెప్పారు. బిజెపి విధానాలు కార్పొరేట్ దిగ్గజాలకు వరాలు కురిపిస్తూ కష్టజీవులపై భారాలు వేస్తుందన్నారు.

స్వాతంత్రం కంటే ముందు నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను బీజేపీ సర్కార్ రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఆర్టికల్ 19ప్రకారం సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, కనీస వేతనం పొందే హక్కులనుండి కార్మికులను దూరం చేస్తుందన్నారు.తన మతోన్మాద కార్పొరేట్ విధానాలతో రాజ్యాంగ విరుద్ధంగా కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ దిగ్గజాలకు దాచిపెడుతుందన్నారు అంబానీ ఆదాని లాంటి అపర కుబేరుల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా చూస్తుందన్నారు. నూటికి 80శాతం మంది దళితులు గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో జాబు కార్డులు కలిగి ఉండి ఉపాధి కోసం రోజువారి పనికి వెళ్తున్నారని, దళితులకు ఆ ఉపాధి కూడా లేకుండా చేయటానికి కేంద్ర బిజెపి సర్కార్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు.80కోట్ల మంది ప్రజలకు ఉపాధి నిచ్చే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో కేవలం 86వేలకోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందన్నారు.పని దినాలను 200రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి సర్కార్ 11ఏళ్ల కాలంలో 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా,ఉన్న ఉద్యోగాలను తొలగించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ రంగ సంస్థలకు అప్పజేప్పడానికి కుట్రలు చేస్తుందని అన్నారు. డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, కేయూ జాక్ చైర్మన్ డా.మంద వీరస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు కవిత, బిక్షపతి, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు మాధురి రత్న ఆండాళ్ దంపతులు వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారిని దర్శించుకుని స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్న వారికి రంగనాయకుల మండపంలో వేద పండితులు శేష వస్త్రం కప్పి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

– జగ్గంపేట, మే 15 (నిఘా న్యూస్):

## రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**అంబర్పేట, మే 15(నిఘా న్యూస్):** బాగ్ అంబర్పేట్ డివిజన్లోని సాయిమధుర నగర్లో రూ.38లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ను పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పొరేటర్ పద్మతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీవాణి



**రామంతాపూర్, మే 15 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్లోని వివేక్ నగర్లో సంక్షేమ సంఘం నూతన కమ్యూనిటీ హాల్ ను రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వివేక్ నగర్లో గతంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ బస్తీ దవాఖాన, వార్డ్ ఆఫీసుకు, ఉపయోగించుకోవడం జరుగుతుందని, కమ్యూనిటీ హాల్ పైన ఒక ఫ్లోర్ వేయించుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా మహిళా సంఘం సమావేశాలకు ఉపయోగపడేందుకు వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ను సంక్షేమ సంఘం ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు అశోక్ రాజా, కోశాధికారి మురళీధర్ చారి, ఉపాధ్యక్షులు సాయినాథ్, జగదీష్, భోగాల అరుణ, సంతోష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## గూడూరు బాబా ఆలయానికి ఐదు శిఖర కలశాలు





**శివ్వంపేట, మే 15 నిఘా న్యూస్):** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరులో దత్తాత్రేయ, శ్రీ షిర్డీసాయిబాబా ఆలయానికి డాక్టర్ సురభి శ్రీనివాస్, ఇందిర దంపతులు ఐదు శిఖర కలశాలను అందజేయనున్నారు. ఆలయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించేందుకు వెళ్లిన శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్కు ఈ విషయాన్ని తెలియజేశారు.

# కియా ఇండియాతో తిరుపతి ఐఐటి ఒప్పందం



**శ్రీకాళహస్తి, మే 15 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు గ్రామంలో ఐఐటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి (ఐఐటి తిరుపతి) పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ పరిశ్రమ అకాడెమియా సంబంధాలను బలోపేతం చేయడంలో ఆవిష్కరణ పరిశోధనల ద్వారా ప్రాంతీయ జాతీయ అభివృద్ధికి దోహదపడే రెండు ప్రధాన వ్యూహాత్మక సహకారాన్ని ప్రకటించడం గర్వంగా ఉంది. ఒక మైలురాయి కదలికలో, దేశంలోని ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ దారులలో ఒకరైన కియా ఇండియా ఐఐటి తిరుపతితో వ్యూహాత్మక ఎంఓయు లోకి ప్రవేశించింది. 35 కోట్ల (2025–2029) పెట్టుబడి నిబద్ధతతో మద్దతు ఉన్న ఐదేళ్ల భాగస్వామ్యం, అధునాతన తయారీ, చైతన్యం స్థిరమైన ఆటోమోటివ్ టెక్నాలజీల డొమైన్లలో ఇంజనీరింగ్ ఎక్సలెన్స్, రీసెర్చ్ ఆధారిత ఆవిష్కరణ పరిశ్రమ సిద్ధంగా ఉన్న ప్రతిభను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమగ్ర సహకారం విద్యా మౌలిక సదుపాయాలను పెంచడం, ప్రభావవంతమైన పరిశోధన కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడడంపై దృష్టి పెడుతుంది. ఒక ముఖ్య లక్షణంలో అత్యాధునిక 'మేకర్స్ లాబొరేటరీ' స్థాపన ఉంది, ఇది విద్యార్థులు ప్రోటోటైప్లను ప్రభావితం చేయడానికి, రూపకల్పన చేయడానికి, నిర్మించగల క్రాస్–డిసిప్లినరీ ఇన్నోవేషన్ స్థలం, ఐఐటి తిరుపతి పాత్రను కట్టింగ్–ఎడ్జ్ అప్లైడ్ రీసెర్చ్కు కేంద్రంగా బలోపేతం చేయవచ్చు. ఇంకా, కియా ఇండియా ప్రీ–ప్లేస్మెంట్ ఆఫర్లతో (పిపిఓలు) ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ను ప్రారంభిస్తుంది. స్కాలర్షిప్ల రూపంలో ఆర్థిక సహాయం మెరిట్ మరియు అవసరం ఆధారంగా ఎం.టెక్ విద్యార్థులకు ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటి అధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ నారాయణపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం సాయుధ పోలీసు బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

– నారాయణపేట, మే 15 (నిఘా న్యూస్):




వేసవి సెలవుల సందర్భంగా పిల్లలు ఆడుకోవడానికి వీలుగా అంబర్పేట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ వారికి ఆట వస్తువులను పంపిణీ అందజేశారు. గురువారం ఆయన తన కార్యాలయంలో పిల్లలకు క్రికెట్ బ్యాట్లు, వికెట్లు, బాల్స్, షెటిల్స్ దగ్గర ఆట పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ నాయకులు నజయ్ ముదిరాజ్, ఆకుల మల్లేష్, నరేంద్ర ముదిరాజ్, బొట్టు మహేష్ గౌడ్, దశరథ్, సురేష్ ముదిరాజ్, అహ్మద్, కాశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– అంబర్పేట, మే 15(నిఘా న్యూస్):

# మనిషి అప్డేట్ కాకపోతే అవుట్ డేటెడ్ అయిపోతాడు

### ఇంపాక్ట్ మోటివేటర్ ఇంతియాజ్ అహ్మద్



**చిట్వేలు, మే 15 (నిఘా న్యూస్):** ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనిషి అప్డేట్ కాకపోతే అవుట్ డేట్ అయిపోతాడు అంటూ నిరంతరం తన ప్రేరణాత్మక సందేశాలతో కొన్ని లక్షల మంది యువత జీవితాలను ప్రభావితం చేస్తూ కొన్ని వేలమంది ట్రైనర్లను తయారుచేసిన ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు. ఇంటికో స్పీకర్ ఊరికో ట్రైనర్ అనే నినాదంతో జ్ఞానాన్ని పంచుతూ యువత ఎంచుకున్న రంగాలలో ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేస్తూ వస్తున్నారు. ఈ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థకు అనుసంధానంగా ప్రముఖ విద్యావేత్తలు జే.డీ లక్ష్మీనారాయణ, డా.బి.వి పట్టాభిరామ్ యండమూరి వీరేంద్రనాథ్, డా.కే.వి అజిత్, బ్రదర్ షఫీ తదితరులు ప్రయాణిస్తున్న బాటలో నేను సైతం నవ భారత నిర్మాణం కోసం అంటూ చిట్వేలి ప్రాంతవాసి ఇంతియాజ్ అహ్మద్ ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్, ట్రైన్ ద ట్రైనర్ తదితర సెషన్లు విజయవంతంగా పూర్తిచేసుకుని ఇటీవల సర్టిఫైడ్ ట్రైనర్గా అర్హత సాధించిన గాడి ఇంతియాజ్ అహ్మద్. తిరుపతిలోని రాణి గెస్ట్ లైన్ హోటల్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొని ఇంపాక్ట్ సంస్థ ప్రముఖులైన సోను శ్రీనివాస్ నేషనల్ ప్రెసిడెంట్, డాక్టర్ శ్రీధర్ విటలం నేషనల్ డైరెక్టర్, రాయలసీమ జోన్ ఇంచార్జ్ తహసున్నిసా బేగం ముఖ్యఅతిథిగా విచ్చేసిన జె.విక్రమ్ రెడ్డి తిరుపతి జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి ద్వారా ప్రశంసా పత్రం, ప్రేరణాత్మక సందేశాలతో ఉత్తమ ప్రతిభ చూపినందుకు మెడల్ అందుకున్నారు.

## వివాహ రిజిస్ట్రేషన్ లేకపోయినా రేషన్ కార్డులు జారీ



**జగ్గంపేట, మే 15 (నిఘా న్యూస్):** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమే అయితే వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కావాలని ప్రభుత్వ నిబంధన విధించడంతో అందరూ చాలా ఇబ్బంది గురవుతున్నారని దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్రంలో శాసనసభ్యులు కూడా ఈ విషయం వల్ల అందరికీ మ్యారేజ్ సర్టిఫికెట్స్ తీసుకోవడం ఖర్చుతో కూడుకున్న విషయంగా పరిగణించి దీనిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని అందులో భాగంగా కొత్త కార్డులు తీసుకునేవారు మ్యారేజ్ సర్టిఫికెట్ దరఖాస్తుతో పొందు పరచవలసిన అవసరం లేదని వీఆర్వో సర్టిఫై చేస్తే సరిపోతుందని తెలియజేశారు. ప్రభుత్వం ట్రాన్స్ జెండర్లకు కూడా కొత్త కార్డులు జారీ చేస్తుందని టిడిపి నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రేఖ బుల్లి రాజు, టిడిపి విభిన్న ప్రతిభవంతుల జిల్లా అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జగ్గంపేట టౌన్ తెలుగు యువత అధ్యక్షులు కొండ్రోతు శ్రీను, క్లస్టర్ కో కన్వీనర్ కొల్లు రామకృష్ణ, దాట్ల సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్గా సూర్యనారాయణ




**గోకవరం, మే 15 (నిఘా న్యూస్):** గోకవరం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన డి.ఎస్.వి సూర్యనారాయణకు ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ కోరుకొండ నూకరాజు, సెక్రెటరీ నాగారపు నాగరాజు, ట్రెజరర్ పప్పల వెంకన్న దొర, చోడిశెట్టి గోపినాథ్ గుప్తా, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శాలువాలతో, బొకేలతో, పూలదండలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ మరి ఒక పర్యాయము గోకవరం బ్రాంచ్ మేనేజర్ గా రావడం చాలా ఆనందంగా ఉందని,మా ఏజెంట్లు పరంగా మంచి వ్యాపారం చేసి అన్ని విధాలాగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ సూర్యనారాయణ మాట్లాడుతూ గోకవరం బ్రాంచ్ లో మరొక్కసారి మీ అందరితో కలిసి పనిచేసే అవకాశం రావడం సంతోషాన్నిస్తోందని, గోకవరం బ్రాంచ్ ను నూతన వ్యాపారపరంగా, పాలసీదారులకు సేవా పరంగా, అడ్మినిస్ట్రేటివ్ పరంగా మన బ్రాంచ్ను ఉన్నత స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తానని ప్రకటించారు. అందరూ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబిఎమ్ కోటేశ్వరరావు, డెవలప్మెంట్ ఆఫీసర్స్, ఆఫీసర్స్ పి వెంకటరావు,ఎలిపే శ్రీనివాస్, చంద్రశేఖర్, ఎల్ఐసి యూనియన్ నాయకులు మురళీకృష్ణ,లీలా కృష్ణ, రాధాకృష్ణ, లక్ష్మి, పద్మజ, అనూష, ఎల్ఐసి ఏజెంట్స్ గోపినాథ్ గుప్తా, పరదేశి రావు, పడమటి నాగేశ్వరరావు, పట్నాయక్, ఎమ్ రామకృష్ణ,అడపా శివ, జి.డేవిడ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ జోన్ రైల్వే బోర్డు సభ్యునిగా నాగేశ్వర రావు

### నంద్యాల జిల్లా రైల్వే సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా

**నందికొట్కూరు, మే15 (నిఘా న్యూస్):** జోనల్ రైల్వే వినియోగదారుల కన్సలైటివ్ కమిటీ మెంబెర్గా నాగేశ్వరరావును కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కుటుంబానికి రుణపడి ఉంటానని, తనకు భారత ప్రభుత్వం రైల్వే సికింద్రాబాద్ జోనల్ వినియోగదారుల కన్సటేటివ్ కమిటీ మెంబర్గా అవకాశం కల్పించన నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు కృతజ్ఞతలు తెలిపిన నేతలతో ఆయన మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి సిఫారసులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ఈ పదవి వచ్చిందన్నారు. నంద్యాల జిల్లాలో రైల్వే శాఖ ద్వారా అభివృద్ధికి ఎంపీ శబరి సలహాలు, సూచనలతో పనిచేస్తాన్నన్నారు. తనకు కంగ్రాట్స్ చెప్పేందుకు వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులకు ధన్యవాదములు తెలుపుతున్నానని నాగేశ్వరావు చెప్పారు.



# ళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో బిఆర్ఎస్ నేతలు

### మహేశ్వరం కాంగ్రెస్ నేత దీప భాస్కర్ రెడ్డి అభ్యంతరం



**మహేశ్వరం, మే 15(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సారధ్యంలోనే అభివృద్ధి సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు దీప భాస్కర్ రెడ్డి అన్నారు. ఈనెల 14న ఎమ్మెల్యే సబితా రెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వం చేతగాని తనంతో ఎన్నికలు నిర్వహించడం లేదని దమ్ముంటే ఎన్నికలు నిర్వహించాలని మాట్లాడడం పద్ధతిగా లేదన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఎన్ని చెక్కులను పంపిణీ చేశారు చెప్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గత 15 నెలలోనే వందలాది చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేసి ఎంతోమందికి నైపుణ్యాలు నేర్పించడానికి కృషి చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ చేసిందన్నారు. సబ్సిడీ గ్యాస్ రూ. 500 కి ఇస్తుందన్నారు. జీరో కరెంట్ బిల్లు జారి చేస్తుందనన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుంది అన్నారు. 42 శాతం బిసి డిక్లరేషన్ చేసిందన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం భారతదేశ చరిత్రలోనే గొప్ప నిర్ణయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేరు చిరస్థాయిలో నిలిచి పోతుందన్నారు. ప్రభుత్వం ఇంత చేస్తున్నా ఏమి చేస్తలేదని చెప్పడం సబితా రెడ్డి అవకాశవాదం అన్నారు. ఏమి చేయడం లేదంటే చర్చకు రావాలన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో దశలవారీగా కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులను చేపడుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్.కె.పురం ,సరూర్నగర్ మహేశ్వరం, కందుకూరు బాలాపూర్ మండల పరిధిలో ఉన్న సుమారు 500శిలాఫలకాలు వేశారన్నారు. అవి ఎక్కడ అక్కడే ఉన్నాయన్నారు. దీనికి ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వంలో మా చెక్కులను ఇస్తూ మమ్ముల్ని విమర్శిస్తారా ప్రజాక్షేత్రంలో తిరగబోనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షేక్ జహంగీర్, బుడుమాల యాదగిరి, కెంచె లక్ష్మీనారాయణ, నవీన్ గౌడ్, మన్న రవి, అబ్దుల్ రవూఫ్, నవాజ్, తయ్యబ్ దయాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతి గంగమ్మ ను దర్శించుకున్న పలమనేరు ఎమ్మెల్యే



**పలమనేరు, మే 15(నిఘా న్యూస్):** పలమనేరు శ్రీ తిరుపతి గంగమ్మను దర్శించుకున్న పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి ఈ సందర్భంగా మొదట మారెమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకున్నారు. అనంతరం టీడీపీ నేతలతో కలసి గంగమ్మను దర్శించుకొని మొక్కుకున్నారు. ఆ అమ్మవారి దయతో వర్షాలు విరివిగా కురవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ఆ అమ్మవారి కృప మనందరిపై చూపాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్ లు ఆయన్ను ఆలయ మర్యాద లతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే స్థానిక బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ వద్ద ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సతీమణి ఎన్. రేణుకా రెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఆర్వీ బాలాజీ, విష్ణు వర్ధన్ రెడ్డి, కుట్టీ, గిరిబాబు, సోమశేఖర్ గౌడ్,నాగరాజు రెడ్డి, రాంబాబు, నాగరాజు, జగదీష్ నాయుడు, కృష్ణమూర్తి, బిఆర్శి కుమార్, హరి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి గుంతలను పూడ్చిన పోలీసులు



**అంబర్‌పేట, మే 15(నిఘా న్యూస్):** గోల్నాక చౌరస్తాలో రోడ్డుపై పడిన గోతులను అంబర్‌పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రావు మట్టితో పూడ్చి వేయించారు. గత కొద్ది రోజులుగా చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు, గోల్నాక మార్కెట్ కు వెళ్లే వైపు రోడ్డుపై గోతులు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో ఇన్స్పెక్టర్ గురువారం ట్రాక్టర్లు ఎర్రమట్టిని తెప్పించి సిబ్బందితో రోడ్డుపై పడిన గోతులను పూడ్చివేయించారు. జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం చేయాల్సిన పనిని ట్రాఫిక్ పోలీసులు చేయడం పట్ల స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబర్ పేట ట్రాఫిక్ పోలీసులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## బాక్స్ క్రికెట్ ప్రారంభించిన సీఐ కరుణాకర్



**హుజురాబాద్, మే 15(నిఘా న్యూస్):** హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ లో నూతనంగా నెలకొల్పబడిన శస్త్ర పబ్లిక్ స్కూల్‌లో బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేసారు, అయితే బాక్స్ క్రికెట్‌ను గురువారం పట్టణ సీఐ టి.కరుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ఎంతో ముఖ్యమని, ఆటల ద్వారానే నాయకత్వ లక్షణాలు వస్తాయని, పిల్లల మానసిక ఎదుగుదలకు ఆటలు ఎంతో దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శస్త్ర పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్, డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐఐ గ్రీన్ సిమెంటెక్ 21వ ఎడిషన్ ప్రారంభం



**హైదరాబాద్ మే 15 (నిఘా న్యూస్)** భారత దేశంలో సిమెంట్ రంగం ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన రంగాలలో ఒకటిగా నిలుస్తుందని పలువురు వక్తలు అన్నారు. ఆర్థిక, పర్యావరణ విలువలను అందిస్తుందని పేర్కొన్నారు. సిమెంట్ రంగంలో సస్టైనబిలిటీ నడిపించే వేదిక అయిన సిఐఐ గ్రీన్ సిమెంటెక్ 21వ ఎడిషన్ రోడ్ టువార్డ్స్ నెట్ జీరో కార్బన్(నికర సున్నా కార్బన్ దిశగా ప్రయాణం) అనే నేపథ్యంతో గురువారం హైదరాబాద్‌లోని హెచ్ఐసిసిలో ప్రారంభమైంది. సిమెంట్ తయారీదారుల సంఘం(సిఎంఏ) భాగస్వామ్యంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ) మే 15, 16 తేదీలలో ఈ వార్షిక సిమెంట్ సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ సమావేశంలో అంబుజా సిమెంట్స్ లిమిటెడ్(అదానీ గ్రూప్) ఎండీ, గ్రీన్ సిమెంట్-25 చైర్మన్ అజయ్ కపూర్, సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ జాయింట్ ఎండీ ఎస్.శ్రీకాంత్ రెడ్డి, గ్రీన్ సిమెంట్ 2025 కో చైర్మన్, అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ లో చీఫ్ టెక్నికల్, చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ డాక్టర్ రాజు గోయల్ పాల్గొని ప్రసాగించారు.

# తిరుపతిలో ఆర్ఎంఎస్ సేవల నిలిపివేతపై ఆందోళన

- తపాలా సేవల మెరుగుపరచే దిశగా నిర్ణయమన్న కేంద్రం
- కేంద్రానికి లేఖ రాసిన ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, మే 15(నిఘా న్యూస్):** రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో టిపి-25 ఆర్ఎంఎస్ విభాగాన్ని నిలిపివేసిన కేంద్ర తపాలా శాఖ నిర్ణయంపై తిరుపతి ఆర్ఎంఎస్ డివిజన్‌కు చెందిన పోస్టల్ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్పు తిరుపతి ప్రాంతంలో తపాలా సేవలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వారు అభిప్రాయపడ్డారుమౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక ప్రాధాన్యత ఉన్న తిరుపతి ఆర్ఎంఎస్ డివిజన్‌కు ఈ నిర్ణయం అన్యాయమని పేర్కొన్నారు. ఈ మేరకు ఉద్యోగులు తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తికి వినతి పత్రం సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ గురుమూర్తి కేంద్ర తపాలా, కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. ఈ లేఖపై తపాలా శాఖ కార్యదర్శి స్పందిస్తూ, టిపి -25 ఆర్ఎంఎస్ విభాగం తపాలా మార్పిడికి పరిమిత స్థాయిలోనే ఉపయోగపడుతోందని, తిరుపతి, సికింద్రాబాద్ స్టేషన్ల మధ్య మాత్రమే తపాలా మార్పిడి జరుగుతుందని, మధ్యలో ఉన్న స్టేషన్లలో తపాలా మార్పిడి తక్కువ పరిమాణంలో జరుగుతోందని తెలిపారు. తిరుపతి-హైదరాబాద్, తిరుపతి-బెంగళూరు మధ్య ఉన్న వైమానిక మార్గాలు, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ ద్వారా సమయానికి తపాలా పంపిణీ జరుగుతోందని స్పష్టం చేశారు. తపాలా పంపిణీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా, భద్రతగా ఉండేందుకు తిరుపతి,కడప, కర్నూలు, అనంతపురం, తిరుపతి, కర్నూలు, నంద్యాల, విజయవాడ, గుంటూరు మధ్య రెండు కొత్త అంతర్గత రోడ్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ మార్గాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రోడ్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ వాహనాలు లాక్ చేసి,సీల్ చేసిన విధానంతో పాటు జిపిఎస్ ట్రాకింగ్ సౌకర్యంతో కూడి ఉండి, తపాలా భద్రత, సమయపాలన మెరుగుపడుతుందని పేర్కొన్నారు. తపాలా సేవల నాణ్యతపై ప్రభావం లేకుండా, ఈ కొత్త వ్యవస్థ వల్ల ప్రజలకు వేగవంతమైన, విశ్వసనీయమైన సేవలు అందుతాయని కేంద్ర తపాలా శాఖ స్పష్టం చేసింది.

# లింక్ రోడ్ల అభివృద్ధిని విస్మరించిన జిహెచ్ఎంసి

- మట్టి పోసి వెళ్లిపోయిన కాంట్రాక్టర్
- గోతులలో పడి గాయాల పాలవుతున్న వాహన దారులు



**అంబర్‌పేట, మే 15(నిఘా న్యూస్):** అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చిన అధికారులు ఫ్లైఓవర్ కిరువైపులా ఉన్న లింక్ రోడ్లను విస్మరించారు. ఇటీవల ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి కావడంతో కేంద్ర మంత్రులు నితిన్ గట్కారి, కిషన్ రెడ్డిలు ప్రారంభించారు. అయితే ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పూర్తి చేసిన ఆర్అండ్‌బి అధికారులు, కాంట్రాక్టర్ లు లింక్ రోడ్లను పట్టించుకోలేదు. ప్రధాన రహదారికి సమాంతరంగా లింక్ రోడ్లను అభివృద్ధి పరచాల్సిన అధికారులు, కాంట్రాక్టర్ లు ఆదిశగా చర్యలు తీసుకోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కేవలం ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న లింక్ రోడ్ల వద్ద సిమెంటుతో పనులు చేయాల్సిన కాంట్రాక్టర్లు మట్టి పోసి చదును చేసి వెళ్లిపోయారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మట్టి కాస్త కొట్టుకుపోయి ప్రధాన రహదారి నుంచి కాలనీలకు వెళ్లే లింక్ రోడ్లు గోతుల మయంగా తయారై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్అండ్‌బి, జిహెచ్ఎంసి అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని వారంటున్నారు.ప్రధానంగా గోల్నాక సాయిబాబా దేవాలయానికి వెళ్లే లింకు రోడ్డు, తులసి నగర్ కాలనీలోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లే రోడ్డు పూర్తిగా గోతులమయంగా తయారైందని వారు అంటున్నారు. ప్రతినిత్యం ప్రధాన రహదారి నుంచి లింక్ రోడ్ల గుండా కాలనీలకు వెళ్లే ద్విచక్ర వాహనదారులు కింద పడుతూ తీవ్రగాయాల పాలవుతున్నారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నంద్యాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి కృషి

- ప్రభుత్వ ఆసుపత్రికి నిధుల కొరత రాకుండా చూస్తాను
- నంద్యాల ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎంపీ శబరి



**నంద్యాల, మే 15 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తామని, 600 పడకలకు ఏర్పాటు చేస్తామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.దగురువారం సాయంత్రం నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రతి పేసెంట్ ను కర్నూలు జిజి హెచ్ కు రెఫర్ చేయవద్దని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరీకి ఎంపీ సూచించారు. గుండె సంబంధిత వ్యాధులు, కాన్సర్ , తదితర రోగులకు ఇక్కడే మంచి వైద్యం అందాలని చెప్పారు. ప్రతి పరీక్షలు ఆసుపత్రిలోనే చేయాలని, బయటకు వ్రాయవద్దన్నారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్య మెరుగుదలకు, ఆసుపత్రి కి వచ్చిన మహిళలు కు విశ్రాంతి తీసుకునేందుకు నూతన గది నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుందాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఎంపీ వెంట ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏ డి మస్తాన్, డాక్టర్ సలీమున్నిసా, సెంట్రల్ సివిల్ సప్లయ్ మెంబర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, జోనల్ రైల్వే వినియోగదారుల కన్సలెంట్ కమిటీ మెంబెర్ వెంకటరంగయ్య, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో బండారి రాజిరెడ్డి సంతాప సభ

### హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మల్లాపూర్, మే 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గానికి తన సోదరుడు దివంగత బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మల్లాపూర్ డివిజన్ పరిధి లోని బ్రహ్మపురి కాలనీలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తన తుదిశ్వాశ వరకు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి రాజిరెడ్డి మరణం అందరికీ తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హమాలీ సంఘం నేత శ్రీనివాస్ రెడ్డి, సంఘం నాయకులు కాసం రాజిరెడ్డి, ధర్మారెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జీవకోనలో... వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**తిరుపతి, మే 15 (నిఘా న్యూస్):** జీవకోనలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జెఎంసి ట్రస్ట్ తరుపున ఏర్పాటు చేసిన రెండు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్స్ ను ప్రారంభించారు. తన పుట్టిన రోజు సందర్భంగా జీవలింగేశ్వర స్వామిని దర్శించిన అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన కుటుంబ సభ్యులు, ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి వాటర్ ప్లాంట్స్ ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల్లో తన దృష్టికి జీవకోనలో తాగునీటి సమస్య వచ్చిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జీవలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఒకటి, రాజీవ్ గాంధీ కాలనీలో మరొక వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. జీవకోన అంటే గత ప్రభుత్వంలో గంజాయికి, డ్రగ్స్‌కు కేంద్రమన్న అపవాదును మూటగట్టుకుందని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి పదకొండు నెలల కాలంలోనే గంజాయిని అరికట్టి ప్రజల మన్ననలను పొందిందని ఆయన తెలిపారు. జీవకోనలో పోలీస్ అవుట్ పోస్ట్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. జీవకోనను అన్ని విధాల అభివృద్ధి చేసి తిరుపతికి ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. కాగా తన పుట్టిన రోజు సందర్భంగా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో బొకేలు, శాలువలు వద్దని పిలుపు నివ్వడంతో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు ఎన్డీఏ నాయకులు ఇవ్వగా వాటిని విద్యార్థులకు ఆయన పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరణి శివ,ఆరణి జగన్, కార్పోరేటర్లు అన్నా అనితా యాదవ్, సంధ్యా యాదవ్, ఎస్కే బాబు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ డాక్టర్ హరిప్రసాద్, ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ కుమారమ్మ, ఎన్డీఏ నాయకులు అన్నా రామకృష్ణ, రాజా రెడ్డి, అన్నారెడ్డి యువరాజ్ రెడ్డి, వీర, పురుషోత్తం, కిషోర్, బాలాజీ, సాయి శివ, సురేష్, భాను, గోపి, పవన్, గోళ్ళ మధు, సుధా, శ్రీనివాస్ యాదవ్, కోనంగి శ్రీరాములు, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు... బంగారం బాకీ ఉన్న ప్రభుత్వం

### కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబిత రెడ్డి



**మహేశ్వరం మే 15(నిఘా న్యూస్):** ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో మంది కుటుంబాలకు దీవెనలుగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలంలో అర్హులైన 180 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కదాన్ని అయినా ఈ ప్రభుత్వం నెరవేర్చిందా, ఎన్నికల సమయంలో మహిళల ఆర్థికాభివృద్ధి, బంగారం, నగదు సహాయం వంటి అనేక గ్యారంటీలు ఇచ్చారు. కానీ ఇప్పటివరకు అమలు జరగలేదన్నారు. లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు 180 తులాల బంగారాన్ని చెక్కులు అందుకున్న వారికి ఈ ప్రభుత్వం బాకీ ఉందన్నారు. ప్రజల హక్కుల కోసం తాము పోరాడుతూనే ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల తహసిల్దార్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల నీటి గుంతలో పడి ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు చిన్నారులు



**చిట్వేల్, మే 15(నిఘా న్యూస్):** చిట్వేల్ మండలం, రాచపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన విషాద ఘటనలో నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ బాధాకర సంఘటనలో చనిపోయిన చిన్నారుల కుటుంబాలకు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులైన చొక్కారాజు శేఖర్ విజయలక్ష్మి కుమారుడు జయంత్ వర్మకు రూ.50 వేల రూపాయలు, రెడ్డి చర్ల వెంకటేష్ రాజు, సుప్రజ కుమారుడు యశ్వంతు రాజుకు రూ.50 వేల రూపాయలు, చుక్కరాజు నరసింహ రాజు చంద్రకళ కుమారుడు దేవానందన్ కు రూ.80 వేల చొప్పున మొత్తం లక్షా 80 వేలు సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేశారు. ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సేవా సంస్థ. సహాయానికి అవసరమైన ప్రతి క్షణంలో అండగా నిలిచే లక్ష్యంతో ఈ ఫౌండేషన్ ప్రతి కష్ట సమయంలో ప్రజలకు అండగా నిలవాలన్న ధ్యేయంతో ముందుకు సాగుతుంది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్గొన్నారు.

### ఇది వర్షం నీరు కాదు.. జాతీయ రహదారిపై

## మురికి నీటి ప్రవాహం

### జలమండలి జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం, ప్రజాపాలిట శాపం



**ఉప్పల్, మే 15 (నిఘా న్యూస్):** ఇక్కడేదో కాలువ పారుతోంది అనుకుంటున్నారా? కాదు, రామంతాపూర్-ఉప్పల్ దారిలో నిర్విరామంగా పొంగుతోన్న డ్రైనేజీ మురుగునీరు ఇది. గత కొన్ని రోజులుగా ప్రవహిస్తున్న మురుగుతో రోడ్డు ఇరువైపులా జలమయంగా మారింది. దుర్గంధం వెదజల్లుతోంది. ఈ రహదారి మీదుగా వెళ్లేందుకు ప్రజలు, వాహనదారులు అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న జలమండలి అధికారులు గానీ జిహెచ్ఎంసి అధికారులు కానీ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. దయచేసి నీరు రోడ్డు పూర్తిస్థాయిలో పాడుతుండడంతో అక్కడి నుండి వెళ్లే వానదారులు పడరాని పాట్లు పడుతున్నారు. హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి, జి హెచ్ ఎం సి అధికారులకు పలుమార్లు ప్రజలు ఫిర్యాదు చేసినప్పటికిని తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రామంతపూర్- ఉప్పల్ ప్రధాన రహదారి జిహెచ్ఎంసి, జలమండలి అధికారులు ఈ రోడ్డుపై రోజు ప్రయాణిస్తున్న తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం సూచనీయమని వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొంటున్నారు.

## అమెరికా విశ్వ విద్యాలయంతో మోహన్ బాబు పాఠశాల ఒప్పందం





**చంద్రగిరి. మే15 (నిఘా న్యూస్):** చంద్రగిరి మండలంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయం అమెరికాలోని పెనిస్టేట్ విశ్వవిద్యాలయంతో పరస్పరం ఒప్పందం కుదుర్చుకుంది. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలోని దాసరి ఆడిటోరియంలో ఈ ఒప్పంద పత్రాలపై ఇరు విశ్వవిద్యాలయాల అధికారులు సంతకాలు చేశారు. భారత దేశంలో ఇలాంటి అమెరికా విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం చేసుకోవటం చారిత్రాత్మకమైన ఘట్టమని ప్రొ. ఛాన్స్ లర్ మంచు విష్ణు తెలిపారు. ఈ పరస్పరవ ఒప్పందం సాంకేతికత మార్పిడికి దోహద పడగలదని పెన్ స్టేట్ విశ్వవిద్యాలయం ఛాన్స్ లర్ డాక్టర్ డేవిడ్ ఎం కల్లజో ఫెరేజ్ అన్నారు. ఈ పరస్పర ఒప్పందం విద్యార్థులకు పలు ఉత్తమ అవకాశాలు కల్పించగలవని రెండు విశ్వవిద్యాలయం అధికారులు తెలిపారు. ఈ ఒప్పందం నూతన ఆవిష్కరణలకు పరిశోధనలకు నాందిపలక గలవన్నారు. పలువురికి ఈ ఒప్పందం ద్వారా ఉత్తమ ఉపాధి అవకాశాలు లభిస్తాయని విశ్వవిద్యాలయ అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు రామారావు, రిజిస్ట్రార్ సారథి, డీన్ లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయంలో గావు, రంగం బలిగంప ఊరేగింపు

### వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం



**మేడ్చల్, మే 15(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూరు గ్రామంలో శ్రీ శివ్వంపేట పోచమ్మ-మైసమ్మ జాతర ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా గురువారం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం శ్రీ దుర్గమ్మ ఆలయం వద్ద గావు రంగం నిర్వహించారు. పూజారి కార్తీక్ భవిష్యవాణి వినిపించి బలిగంప ఊరేగింపును చేపట్టారు. ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల సంజీవరెడ్డి,ఉపాధ్యక్షుడు ఎన్.నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుంటాలకు రాష్ట్ర మంత్రుల రాక





**లోకేశ్వరం, మే 15 (నిఘా న్యూస్):** కుంటాల మండల కేంద్రమైన కుంటాలకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క శుక్రవారం నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని పర్యటించనున్నట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం తెలిపారు. అనంతరం మండల కేంద్రమైన కుంటాలోని మున్నూరు కాపు సంఘ నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శిశు సంక్షేమ శాఖ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తో పాటు ఎమ్మెల్యేలు భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి హాజరవుతారు అనంతరం 12:50 కు మంచిరాల్ లోని కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్ బయలు దేరుతారని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు అధిక సంఖ్యలో మండల కేంద్రమైన కుంటాలలో నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సుకు రైతులు మండల ప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 33 మందికి జైలు శిక్ష

### అంబర్ పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రావు



**అంబర్‌పేట, మే 15(నిఘా న్యూస్):** మద్యం తాగి వాహనాలను నడపరాదని అంబర్ పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రావు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో పట్టుబడితే జరిమానా, జైలు తప్పదని హెచ్చరించారు.గత జనవరి నెల నుంచి ఇప్పటివరకు అంబర్ పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో 893 మంది వాహనదారులు పట్టుబడ్డారని తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరచడం జరిగిందని తెలిపారు. ఇందులో 508 మంది వాహనదారులకు కోర్టు రూ. 11,28,300 జరిమానా విధించిందని పేర్కొన్నారు. అదేవిధంగా 33 మంది వాహనదారులకు కోర్టు జైలు శిక్ష విధించిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన వాహనదారులకు సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

## రీజినల్ రింగ్ రోడ్

# విస్తరణ పనులు వేగవంతం చేయాలి

● భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లింపులు ప్రామాణికంగా ఉండాలి ● జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, మే 15 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్ విస్తరణ పనుల ప్రగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో భూసేకరణకు సంబంధించిన అంశాలపై గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.భూములు అందించిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. నష్టపరిహారం చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలన్నారు, ప్రతి రైతుకు న్యాయం జరగాలని సూచించారు. ప్రతి గ్రామంలో భూసేకరణకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రాజెక్టు ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు.సర్వే ప్రక్రియ నుంచి పరిహార చెల్లింపుల వరకు ప్రతీ దశలో అధికారుల బాధ్యత అన్నారు.రైతుల నుండి స్వచ్ఛందంగా భూములు సేకరించేలా అవగాహన కల్పించాలన్నారు. పరిహారం చెల్లింపులు ప్రామాణికంగా ఉండాలన్నారు. భూములను అందించిన రైతులకు న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. రైతుల భూమికి తగినంత నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాస్తవిక మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం నిర్ణయించాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, ఆర్‌డీఓలు మాట్లాడారు. కొన్ని ప్రాంతాల్లో భూసేకరణకు సంబంధించి రైతుల్లో అభిప్రాయ బేధాలు, సర్వేలో సాంకేతిక సమస్యలు, స్థానిక స్థాయిలో అవగాహన లోపం వంటి అంశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ రహదారి పూర్తయితే హైదరాబాద్ చుట్టూ ఉన్న జిల్లా కేంద్రాలు, ప్రధాన పట్టణాలతో వేగవంతమైన అనుసంధానం ఏర్పడుతుందన్నారు. వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి మేలుచేస్తుందని తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలంటే అధికారులు నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సమావేశంలో రెజినల్ అధికారి శివశంకర్, యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులు, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు, ఆర్‌డీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భక్తుల కోరికలు తీర్చు హనుమాన్ దేవాలయం

### ప్రత్యేక పూజలు చేస్తున్న వినయ్ శర్మ



**ధర్మపురి, మే15 (నిఘా న్యూస్):** భక్తుల కోరికలు తీర్చు హనుమాన్ దేవాలయం ఎప్పుడు భక్తులతో కిటకిటలాడుతుంది. నియోజకవర్గంలోని ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామివారి దేవాలయం నిత్యం భక్తుల తాకిడితో దివ్య క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఈ ఆలయం చారిత్రకంగానూ ఎంతో ప్రాశస్త్యాన్ని కలిగి ఉంది. ప్రతి ఏడాది వేల మంది భక్తులు ఇక్కడికి వచ్చి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుంటారు. ఆలయ అర్చకులు, తిరుమల తిరుపతి దేవస్థానం ఉత్తీర్ణ పండితులు ఈదులవాడ వినయ్ శర్మ తన శిష్య బృంద సభ్యులైన మరో ఇద్దరు అర్చకులతో కలిసి నిత్యం ఉదయం, సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు అందిస్తున్నారు. రాజారాంపల్లి గ్రామానికి చెందిన ఈదులవాడ వినయ్ శర్మ తన పంచాంగం వాస్తు జ్యోతిష్య పాండిత్యంతో పరిసర మండలాలతో సుదూర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులకు తన పాండిత్య వైభవాన్ని ప్రదర్శిస్తూ భక్తుల మన్నన పొందుతున్నారు. అలాగే ఇక్కడి హనుమంతుడిని పూజించడం వల్ల ఆపదలు,అనారోగ్యాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం అందుకే ఈ ఆలయానికి ప్రతి ఏటా వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని వినయ్ శర్మ తెలిపారు.ఆలయ అర్చకులు వినయ్ శర్మ భక్తులకు మంచి సేవలు అందించడంతో పాటు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడు. భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్

### హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్




**హుజురాబాద్, మే 15 (నిఘా న్యూస్):** హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హుజరాబాద్ డివిజన్లోని హుజూరాబాద్ టౌన్ లో 32 వాహనాలు, జమ్మికుంటలో 19వాహనాలు, వీణవంకలో 13వాహనాలు, సైదాపూర్‌లో 3వాహనాలు, కేశపట్నంలో5 వాహనాలు ఇల్లంతకుంటలో 10, వాహనాలను నెంబర్ ప్లేట్, మైనర్ డ్రైవింగ్ లలో సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించి అట్టి నెంబర్ ప్లేట్ లేని యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అన్ని వాహనాలకు నెంబర్ ప్లేట్స్ వారి ద్వారా అమర్చడం జరిగింది మైనర్ డ్రైవింగ్ వాహన యజమానులకు మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి మైనర్లు వాహనాల నడిపితే వారి తల్లిదండ్రులు బాధ్యులు అవుతారని మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని కౌన్సిలింగ్ నిర్వహించారు. డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు ఉంటాయని తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ప్రతి ఒక్కరు యధావిధిగా నెంబర్ ప్లేట్ పెట్టుకొని వాహనాలు నడపాలని ఏసిపి హుజురాబాద్ సూచించనైనది, లేనియెడల చట్ట పరిధిలో చర్యలు ఉంటాయని హెచ్చరించనైనది. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ పరిధిలో ఉన్న ఇన్స్పెక్టర్లు టి. కరుణాకర్. వి.రవి, కిషోర్, పులి వెంకట్ సబ్ ఇన్స్పెక్టర్లు యూనస్ అహ్మద్ అలీ, తిరుపతి, శేఖర్ రెడ్డి, రవి, రాజ్ కుమార్, తిరుపతి సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగతుర్తికి సేవారత్న అవార్డు ప్రధానం

● అవార్డు ప్రదానం చేసిన, అక్షిత ఫౌండేషన్, నటరాజ అకాడమీ
● రవీంద్ర భారతిలో నటరాజ్ అకాడమీ 17వ వార్షికోత్సవ వేడుకలు




**మేడిపల్లి, మే 15 (నిఘా న్యూస్):** సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన తుంగతుర్తి రవి మానవసేవే మాధవసేవగా భావించి ఆపదలో ఉన్న వారికి అండగా ఉండాలని దృఢ సంకల్పంతో ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అనాధ పిల్లలకు పుస్తకాలు, బట్టల పంపిణీ, మండువేసవిలో చలివేంద్రాల ఏర్పాటు, వరద బాధితులకు నిత్యవసర సరుకులు, కోవిడ్ సమయంలో నిత్యం అన్నదానం, నిత్యవసర సరుకుల పంపిణీ, యువకులకు క్రీడా పోటీలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాడు. తుంగతుర్తి రవి సమాజ సేవలను గుర్తించి నటరాజ్ అకాడమీ 17వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా తుంగతుర్తి రవిని సేవా రత్న అవార్డుతో ఘనంగా సత్కరించింది. హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన ఆడిటోరియంలో నటరాజ్ అకాడమీ, అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొని తుంగతుర్తి రవిని అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మనకున్న దానిలో నలుగురికి సహాయ పడాలని కోరారు. మన వంతు సామాజిక బాధ్యతగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహిస్తున్నామని, తనను సేవా రత్న అవార్డుతో సత్కరించిన నటరాజ అకాడమీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అవార్డు మరింత ఉత్సాహాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహకులు అక్షిత ఫౌండేషన్ సభ్యులు, నటరాజ్ అకాడమీ సభ్యులు, కళాకారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణనే కర్తవ్యంగా జియావుద్దిన్ సేవలు



**హైద్రాబాద్, మే 15(నిఘా న్యూస్):** విధి నిర్వహణనే కర్తవ్యంగా క్రమ శిక్షణతో పని చేసి అందరి మన్ననలను పొందిన ఉత్తమ అధికారి మహ్మద్ జియావుద్దిన్ అని డిప్యూటీ సీఈఓ తిరుపతమ్మ, బి మీనా తెలిపారు. సికింద్రాబాద్ లోని ఆర్టీసీ డిప్యూటీ సీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్(ఫైనాన్స్) గా పని చేస్తున్న మహ్మద్ జియావుద్దిన్ అకౌంట్స్ అధికారిగా పదోన్నతి పొంది కరీంనగర్‌కు బదిలీ కావటంతో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించటంతో పాటు తోటి ఉద్యోగులను కుటుంబ సభ్యులతో సమానంగా భావిస్తు అందరి మన్ననలు పొందిన ఆదర్శ ఉద్యోగి జియావుద్దిన్ అని కొనియాడారు. ఆర్టీసీ సంస్థనే ప్రాణంగా భావించి అభివృద్ధే లక్ష్యంగా చిరునవ్వుతో సమస్యలను పరిష్కరించే ఉత్తమ అధికారి జియావుద్దిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది బండి స్వామి, వెంకటయ్య, నీల శ్రీశైలం, నిరంజని, అబ్బయ్య, సత్తయ్య, చారి, విష్ణు దాసు, తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం పిఎస్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**చోడవరం, మే 15 (నిఘా న్యూస్):** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం చోడవరం పోలీస్ స్టేషన్‌లో అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు కేసు విచారణ పురోగతి పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. స్టేషన్ ఇంచార్జ్ ఎస్ హెచ్ ఓ పి.అప్పలరాజు ఎస్సైలు బి.జోగారావు బి. నాగ కార్తీకలతో సమావేశమై ఆయన పలు కీలక సూచనలు చేశారు. ప్రజలతో మరింత సమగ్ర సంబంధాలు ఏర్పరచుకోవాలని పోలీసు సేవలు పాదదర్శకంగా వేగవంతంగా అందుబాటులో ఉండాలన్నారు.

## మహిళలతో విదేశీయుల కాళ్ళు కడగడం సిగ్గుచేటు



**వరంగల్, మే 15 (నిఘా న్యూస్):** ఇది తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి జరిగిన ఘోరమైన అవమానం సిగ్గుచేటు. తెలంగాణ మహిళలతో ప్రపంచ అందగత్తెల పోటీదారుల కాళ్ళు కడిగించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం. కొండా సురేఖ, సీతక్క స్థానిక మంత్రులుగా ఉన్న ఓరుగల్లులో విదేశీ మహిళల కాళ్లు కడిగి తెలంగాణ పరువు తీసిన కాంగ్రెస్ ప్రభుత్వం.ఆ తర్వాత టవల్స్‌తో వారి కాళ్ళు తుడిపించిన వైనం. రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలు, చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు పుట్టిన నేల ఓరుగల్లు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళతో పాటు, దేశంలోని మహిళ లోకాన్ని ప్రపంచం ముందు అవమానపరిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టింది. తెలంగాణ ఆడపడుచులతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం తూవ్వాలతో తుడిపించడం అవమానకరమైన దుర్మార్గమైన అత్యంత హేయమైన చర్య. యావత్ తెలంగాణ మహిళా లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలి. కోటీశ్వరులను చేస్తామని తమ కాళ్ళ మీద తాము నిలబడేలా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్లు కడిగించడం ద్వారా ఈ సమాజానికి ఏం సంకేతాలు ఇచ్చారు.దీనిని యావత్తు సమాజం ఖండిస్తుంది

## మేడ్చల్ నుండి కాళేశ్వరం వరకు ప్రత్యేక బస్సులు



**మేడ్చల్, మే 15(నిఘా న్యూస్):** మేడ్చల్ పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం తేదీ 15నుండి 26వరకు మేడ్చల్ నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు ప్రతి రోజు రాత్రి 08.00గ.లకు ప్రత్యేకంగా మెట్రో డీలక్స్ బస్సు నడపబడుతుందని డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఈ బస్సు మరుసటి రోజు ఉ.03.00గ.లకు చేరి తిరిగి ఉ.09.00 గ.లకు బయలు దేరుతుందన్నారు. టిక్కెట్లు బస్సులోనూ, ఆన్లైన్‌లో www.tgsrtc.in వెబ్‌సైట్‌లో పోవుటకు 78884, తిరుగు ప్రయాణంకు 78885 సర్వీసు నంబర్లపై రిజర్వేషన్ చేసుకో వచ్చునని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ డిపో మేనేజర్ ఎ.సుధాకర్ తెలియజేశారు.

## షార్ట్ సర్క్యూట్ తో బస్సు దగ్ధం



**మేడ్చల్, మే 15(నిఘా న్యూస్):** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మేడ్చల్ మండలంలోని బండ మైలారం నుండి కొంపల్లికి వెళ్తుండగా మేడ్చల్ ఐటిఐ వద్దకు రాగానే ఓ ప్రైవేట్ బస్సులో మంటలు ఒకసారిగా చెలరేగాయని,దీంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సును పక్కకు ఆపిన క్షణాలో బస్సు మొత్తం పూర్తిగా దగ్ధమైందన్నారు. బస్సులో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ ద్వారానే బస్సు దగ్ధమైందని డ్రైవర్ తెలిపారు. సంఘటనా స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటన స్థలానికి మేడ్చల్ పోలీసులు చేరుకొని పూర్తి వివరాలను సేకరిస్తున్నారు.

## ర్కెట్ కమిటీని అభినందించిన మంత్రి సురేఖ



**వరంగల్, మే 15 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ గురువారం కృష్ణ కాలనీలోని కృష్ణ కాలేజ్ డెవలప్మెంట్ కార్యక్రమానికి విచ్చేసిన నూతనంగా ఎన్నికైన వరంగల్ కూరగాయల వర్తక సంఘం కార్యవర్గం వ్యాపారస్తులు శాలువాతో సత్కరించారు. నూతన కార్యవర్గానికి మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్కెట్లో ఉన్న కమీషను హెూల్ సేల్ రిటైల్, చిరు వ్యాపారులు వ్యాపారస్తులను ఇరు వర్గాలను కలుపుకొని ముందుకు సాగాలని నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గులాం మున్న కోశాధికారి మల్లూరి బాబురావు ఉపాధ్యక్షులు కాసర్ల రాజు పిన్న మల్లేశం దామర కొండ కరుణాకర్ బత్తుల నవీన్ సహాయ కార్యదర్శి చుక్క రవీందర్ పార్శ వీరన్న ,బోత్త చందర్ సహకోశాధికారి పిన్నా రాజేష్ శాత రాసి నాగరాజు కోరబోయిన రాజేష్. గౌరవ అధ్యక్షులు కార్పోరేటర్ చింతాకుల అనిల్ సునీల్ జారతి రమేష్ పార్శ గోపి కర్ర వెంకన్న కార్యవర్గం తదితరు కలిశారు.

## వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేసిన హెచ్ పీ పెట్రోల్ బంకు




**వలిగొండ, మే 15 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్.పీ) యాజమాన్యం గురువారం పెట్రోల్ పోసుకునే వాహనదారులకు మజ్జిగ సరఫరా చేయడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. హెచ్పి యాజమాన్యం వారు నిఘా న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే నెలలో వాహనదారులకు ఇబ్బందులు కాకుండా చల్లటి మజ్జిగను సరఫరా చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు హెచ్పీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**వలిగొండ, మే 15(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామానికి చెందిన ఏనుగు శంకర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ 24 వేల రూపాయల చెక్కును సుంకిశాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ మచ్చగిరిగుట్ట డైరెక్టర్ ఈతాప రాములు గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి మాజీ సర్పంచ్ మొగిలి పాక నరసింహ వింజమూరు రమేష్ బాలకృష్ణ బాల నరసింహ సత్యనారాయణ గౌడ్ మల్లేష్ గౌడ్, జమ్మయ్య, ముత్యాలు, కే వెంకటేశం, కే జంగయ్య, ఈర్లపల్లి రాములు, దేశపాక సుదర్శన్,డాక్టర్ నరేష్, ఈర్లపల్లి మధు, పుల్లయ్య, శంకరయ్య రామకృష్ణ శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిద్దిపేట రన్నర్స్ అధ్యక్షులుగా నునిగని రాజు



**సిద్ధిపేట, మే 15(నిఘా న్యూస్):** సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా నునిగని రాజు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సిద్ధిపేట రన్నర్స్ అసోసి యేషన్ అధ్యక్షునిగా నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను అప్పగించినందుకు తనతోటి రన్నర్స్ కు ధన్యవాదాలు తెలిపారు. సిద్ధిపేటను ఆరోగ్య వంతమైన సిద్ధిపేటగా మార్చడానికి మా రన్నర్ అసోసియేషన్ కంకణం కట్టుకుందని అన్నారు. సిద్ధిపేటలో రన్నింగ్ కమ్యూనిటీని మరింత పెంచేందుకు శ్రాయశక్తుల కృషి చేస్తానని, ఈ పెద్ద పరుగులో సిద్ధిపేటను మీ అందరి సహకారంతో గతంలో కంటే తృతీయ స్థానంలో తీసుకుపోయే విదంగా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు, కాబట్టి మా యొక్క నూతన కమిటీ మరింత బాధ్యతతో యువతను డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఫిజికల్ యాక్టివిటీ మరియు రన్నింగ్ వైపు కచ్చితంగా నడిచే విదంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా బాపురెడ్డి, నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ నర్సింలు, కోశాధికారి రమేష్, శ్రావణ్ రెడ్డి,జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, నరసింహారెడ్డి, జగదీష్, అశోక్, లింగారెడ్డి, వీరన్న, శ్రీనివాస్, వేణు, గోపాల్, సురేష్,విజయ్, పండరిలు పాల్గొన్నారు.

### జులై15 కల్లా... ఖమ్మం-దేవరపల్లి

# గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేయాలి

**గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, మే 15(నిఘా న్యూస్):** జులై 15 కల్లా ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, అధికారులతో కలిసి వేంసూరు నుండి ధాంసలాపురం వరకు ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే గుండా ప్రయాణిస్తూ, క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జిల్లాలో 3ప్యాకేజులుగా విభజించి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. పనులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, సమస్యలు గురించి తెలుసుకోవడానికి పర్యటిస్తున్నట్లు తెలిపారు. జులై15 కల్లా పూర్తిస్థాయిలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు.ప్యాజేజి-1 క్రింద తల్లంపాడు నుండి సోమవరం వరకు 30 కి.మీ. మేర రోడ్డు నిర్మాణం రూ. 772.11 కోట్ల అంచనాలతో చేపట్టగా, 75 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఇట్టి ప్యాకేజీలో 32 స్ట్రక్చర్లు ఉండగా, 29 పూర్తయ్యాయని తెలిపారు.ధాంసలాపురం వద్ద ఎన్ఎస్పి కాల్వలో పిల్లర్ల విషయమై అలైన్మెంట్ లో కాస్త ఆలస్యం అవగా, ప్రస్తుతం పనులు వడివడిగా సాగుతున్నాయన్నారు.ప్యాకేజి-2 క్రింద సోమవరం నుండి చింతగూడెం వరకు 27 కి.మీ. మేర రూ. 637.11 కోట్ల అంచనాలతో పనులు చేపట్టినట్లు, ఇప్పటివరకు 81 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఇట్టి ప్యాకేజీలో 39 స్ట్రక్చర్లకు గాను 35 నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన అన్నారు.ప్యాకేజి-3 క్రింద చింతగూడెం నుండి రేచర్ల వరకు 38 కి.మీ. మేర రూ. 804.69 కోట్ల వ్యయ అంచనాలతో పనులు చేపట్టగా, ఇప్పటి వరకు 85 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఈ ప్యాకేజి కి సంబంధించి 55 స్ట్రక్చర్లు ఉండగా, 51 నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు.పనుల పురోగతికి ఎటువంటి సమస్యలు లేవని, అన్ని ప్యాకేజీలలో పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో సర్వీస్ రోడ్ విషయమై ప్రతిపాదనలు సమర్పించి, మంజూరు చేయిస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాంత మంత వ్యవసాయ ప్రాంతం కావున, సర్వీస్ రోడ్ చాలా అవసరమని మంత్రి అన్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే లో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 3 ఎక్జిట్లు ఉన్నాయని, దేశంలోని ఏ రాష్ట్రంలోని నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే లో 3 ఎక్జిట్లు లేవని మంత్రి అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే, ప్రయాణ సమయం ఎంతో ఆదా అవుతుందని, రవాణా వ్యవస్థ మెరుగవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి దివ్య, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లగడపాడులో డీఎస్పీ హనుమంతరావు కార్డెన్ సెర్చ్

### గ్రామంలో ప్రశాంత వాతావరణము ఉండాలి



**పెదకూరపాడు, మే15(నిఘా న్యూస్):** పెదకూరపాడు మండలంలోని లగడపాడు గ్రామంలో సత్తెనపల్లి డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం భారీ కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ భారీ తనిఖీలు నిర్వహించారు. పత్రాలు లేని 46వాహనాలు బైకులు, తొమ్మిది సంచుల పెద్ద పెద్ద గులక రాళ్లు, ఆరు కత్తులు, మూడు గొడ్డలు, రెండు గడ్డపారలు, తనిఖీల్లో దొరకగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం ఉండాలని, పోలీసు వారికి సహకరించాలని, డగ్స్ రహిత గ్రామంగా లగడపాడు ఉండాలని అన్నారు. కొత్త వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే 100కు గాని దగ్గర్లో ఉన్న స్టేషన్ గాని ఫోన్ కాల్ డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల సిఐలు, అచ్చంపేట సీఐ పోలూరి శ్రీనివాసరావు, అమరావతి సిఐ అచ్చయ్య, క్రోసూరు సిఐ సురేష్, పెదకూరపాడు ఎస్సై గిరిబాబు, అమరావతి ఎస్ఐ రాజశేఖర్, అచ్చంపేట ఎస్ ఐ వెంకటేశ్వరరావు, కోసూరు ఎస్సైరవి బాబు, ముప్పాళ్ళ ఎస్ఐ సోమేశ్వరరావు, బెల్లంకొండ ఎస్సై ప్రవీణ్,ఇంకా కొంతమంది ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావడమే ఆశయం

### కుప్పంలోని లింగాపురం గ్రామస్తులు



**తిరుపతి, మే 15 (నిఘా న్యూస్):** రామకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ అలిపిరి పాదాల మండపం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిమానులు. కుప్పం నియోజకవర్గ లింగాపురం గ్రామస్తులు ఏ గోపి 101 టెంకాయలను కొట్టి ముక్కు చెల్లించుకుని అలిపిరి మెట్ల మార్గం గుండా తిరుమలకు వెళ్లారు, గురువారం స్థానిక అలిపిరి పాదాల మండపం వద్ద కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలం లింగాపురం గ్రామస్తు లు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కుప్పం నియోజకవర్గ నుంచి పోటీ చేసిన నారా చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ముక్కులు మొక్కుకుని నేడు అలిపిరి పాదాల మండపం వద్ద 101 కుట్టి ముగ్గులు చెల్లించి గ్రామస్తులు అందరూ కలిసి శ్రీవారి దర్శించుకు నేందుకు తిరుమలకు వెళ్లారు,ఈ కార్యక్రమం రామకుప్పం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, ఏ.గోపి,టిడిపి బీసీ నాయకులు జగన్నాథం ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గం నుంచి విచ్చేసిన చంద్రబాబు నాయుడు అభిమానులకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. అలాగే యువజన సౌకర్యా స్థానికులు జగన్నాథం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం మోహన్ బాబు శ్రావణ్, జయప్ప రామచంద్రప్ప లక్ష్మీకాంతం వసంత రేణుక వినోద ఈశ్వరమ్మ స్వర్ణలత త్యాగరాజు తదితరులు వెళుతున్నామని తెలిపారు.

### పర్యావరణానికి తీవ్ర హాని

# మామూళ్ల మత్తులో అధికారులు

**అనుమతులు లేని ఇటుక బట్టీలపై చర్యలు చేపట్టాలంటూ పలు సంఘాలు విజ్ఞప్తి**



**ఇల్లందు, మే 15 (నిఘా న్యూస్):** ఇల్లందు మండల పరిధిలో బొజ్జయిగూడెం, మామిడిగూడెం పంచా యితీ తీగలంచ, గ్రామాలలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీల వ్యాపారం జోరుగా నిర్వహిస్తూ, బట్టీలు నడిపిస్తున్న భూములకు ఎలాంటి అనుమతులు లేకపోయినా ఏజెన్సీలో అక్రమంగా ఇటుక బట్టీల దందా నడుపుతూ కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారంటూ పలు సంఘాల ఆరోపిస్తు న్నాయి, మండలంలో ఇటుక బట్టీలపై అధికారుల పర్యవేక్షణ లోపంతో అక్రమార్కులకు కలిసివస్తుంది. ఇటుక బట్టీలు నిర్వహించేందుకు రెవిన్యూ, నీటి పారుదల, పంచాయతీరాజ్, భూగర్భ గనులు,అటవీ కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్ శాఖ అనుమతులు ఉండాలి కానీ ఆయా శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణివల్ల లాభసాటి వ్యాపారం కావడంతో ఇటుక బట్టి నిర్వాహకులు ఆయా పంచాయతీ పరిధిలోని రెవిన్యూ శాఖ అనుమతులు తప్పనిసరి కానీ అవేమీ పట్టనట్లుగా ఆ పంచాయితీ పరిధిలోని రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొంత డబ్బును ముట్ట చెప్పి వాళ్ల పంట భూములను కొన్ని సంవత్సరాలు లీజుకు తీసుకొని ఇటుక బట్టీలు నెలకొల్పుతూ పర్యావరణానికి తీవ్ర హాని చేస్తున్నా రంటూ పేర్కొన్నారు. పంట భూములలో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నందున నాల పన్ను చెల్లించాలి. భూగర్భ శాఖల నుండి అనుమతులు పొందాలి ఇవి ఏమీ లేకపోగా. అక్రమార్కులు చెరువు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తూ బట్టీలకు కావాల్సిన సామాగ్రిని బట్టి నిర్వాహకులు ట్రాక్టర్ ల ద్వారా అక్రమంగా రాత్రికి రాత్రి చెరువు మట్టిని, అడవి నుండి కలప ను తరలిస్తూ చీకటి దందా నిర్వహిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఇటిక బట్టిలపై దాడులు చేయాల్సిన అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకుండా ఉండటంపై ఆగ్రహిస్తున్నసంఘాలు. ఇప్పటికైనా జిల్లా అధికారులు అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని పలు సంఘాలు కోరుతున్నాయి.

## యువ నేతలకు మార్గదర్శకుడు మంత్రి ఫరూక్



**నంద్యాల, మే 15 (నిఘా న్యూస్):** సుదీర్ఘ రాజకీయ అనుభవం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు కీలకమైన శాఖలకు మంత్రిగా, విభజిత ఆంధ్రప్రదేశ్ లో కూడా అసెంబ్లీ స్పీకర్ గా, రెండు పర్యాయాలు మంత్రిగా, ప్రస్తుత రాష్ట్ర న్యాయశాఖ, ముస్లిం మైనారటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ రాష్ట్రాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని, మున్సిపల్ కౌన్సిలర్ గా రాజకీయ ప్రవేశం చేసి, ఎమ్మెల్యే గా ఎమ్మెల్సీ విజయం సాధించి నంద్యాల అభివృద్ధికి బాటలు వేసి సాధారణ పౌరుడుగా నంద్యాలో కలియ తిరుగుతూ అన్ని వర్గాల వారుకి అందుబాటులో ఉన్న ఎన్ ఎం డి ఫరూక్ నేటి యువతరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయుడని, మా లాంటి యువ ఎంపీలకు మార్గదర్శకుడని, ఫరూక్ 75 వ పుట్టినరోజు వేడుకలలో తాను పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సొంతగా భారీ కేక్ తెచ్చి కట్ చేసి మంత్రి ఫరూక్ కు తినిపించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. మంత్రి ఫరూక్ భవిష్యత్తులో కూడా ఆనందం, ఆరోగ్యంగా ఉండేలా ఆ దేవుళ్ళు దీవించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. నంద్యాల ప్రశాంతంగా ఉండేందుకు మంత్రి ఫరూక్ కృషి వెలకట్ట లేనిదన్నారు.

## సీఐ కొండలరావును సన్మానించిన బీజేపీ శ్రేణులు




**ఆలేరు, మే15 (నిఘా న్యూస్):** నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన కొండలరావు గురువారం ఆలేరు పోలీస్ స్టేషన్లో ఆలేరు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమార్ స్వామి గౌడ్. ఆలేరు ఎస్సై కోమండ్ల రజనీకర్ రెడ్డి,బిజెపి జిల్లా కౌన్సిలర్ సభ్యులు బోగ శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షుడు మాసాపేట రాజు శాలువాతో సన్మానించారు. తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మెగా అక్కు ప్రెజర్ వైద్య శిబిరం



**తిరుపతి, మే 15(నిఘా న్యూస్):** ఆరు రోజులపాటు మెగా అక్కు ప్రెజర్ వైద్య శిబిరం రామ్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన్ సమస్త రాజస్థాన్ వారి సహకారంతో చేస్తున్నామని రోటరీ క్లబ్ తిరుపతి వారు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరులు సమావేశంలో తిరుపతి రోడ్డు క్లబ్ వారు మాట్లాడుతూ శుక్రవారం స్థానిక బి, 303 హాలో చంజీ ప్లాజా రోటరీ ఆఫీస్ ఇన్కమ్ టాక్స్ ఆఫీస్ ఎదురుగా భవాని నగర్లో అక్కు ప్రెజర్ సుజాక్ వైబ్రేషన్ మ్యాగ్నెట్ తెరపి పద్ధతుల ద్వారా వైద్యులచే బీపీ షుగరు బ్యాక్ పెయిన్ ఒబెసిటీ సయాటికా నొప్పి సర్వైకల్ నొప్పి థైరాయిడ్ ఆర్థరైడ్స్ క్రానిక్ తలనొప్పి జాయింట్ పెయింట్స్ నొప్పులు కాళ్లు చేతులు తిమ్మిర్లు ఉదర సంబంధాలు, శ్వాస సంబంధ వ్యాధులకు మందులు లేకుండా ఆపరేషన్ లేకుండా ఈ శిబిరంలో చికిత్స చేయబడును స్థానిక ప్రజలకు చికిత్స అందించనున్నామని ఈ వైద్య శిబిరానికి రావాలనుకునేవారు ముందుగా 88 0 1 8 0 8 4 6 4 నెంబర్ కు వాట్సాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రిజిస్ట్రేషన్ ఫీజు ఆరు రోజులకు గాను వంద రూపాయలు మాత్రమే అని మరిన్ని వివరములు కోసం 80 72 93 97 12 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించగలరని తెలిపారు.

# పాండురంగ స్వామి రథోత్సవంలో పాల్గొన్న మంత్రి



**కొలిమిగుండ్ల, మే 15 (నిఘా న్యూస్):** కోయిలకుంట్ల పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఆలయ కమిటీ సభ్యులు రథోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ రథోత్సవ వేడుకలలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు కలిసి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రథోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

### ముధోల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్



**భైంసా, మే15 (నిఘా న్యూస్):** భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులు మొత్తం 40 మంది అర్హులకు 20 లక్షల రూపాయల చెక్కులను ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బాధితులకు పంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బాధితుల తరఫున ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్, ముత్యంరెడ్డి,గంగారెడ్డి, బషీర్, సుదర్శన్, షఫీ,మండలాల కార్యకర్తలు సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులు తదితరులు ఉన్నారు.

# అంబర్ పేటలో కిషన్ రెడ్డి తిరంగా ర్యాలీ




**అంబర్‌పేట, మే 15(నిఘా న్యూస్):** ఆపరేషన్ సిందూర్ విజయాన్ని స్మరించుకుంటూ, మన సైనికుల వీరత్వాన్ని త్యాగాలను మననం చేసుకుంటూ భారత్ ఐక్యవేదిక అధ్యక్షుడు మూల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అంబర్ పేటలో తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చే నంబర్ మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ వద్ద ప్రారంభమైన ర్యాలీ కాచిగూడ కృష్ణానగర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, కార్పొరేటర్లు అమృత, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, ఎడెల్లి అజయ్ కుమార్, బిజెపి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బలిజగూడ వీరభద్ర స్వామి ఆలయంలో చోరీ

**అబ్దుల్లాపూర్‌మెట్, మే 15(నిఘా న్యూస్):** బంగారం వెండి ఆభరణాలు చోరీకి గురైన ఘటన గురువారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి బలిజాగూడ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో గత 18 సంవత్సరాల నుండి సజ్జల భూషణ్ ఆలయ పూజారిగా పని చేస్తున్నాడు. ఎప్పటిలాగే పూజారి బుధవారం సాయంత్రం 6:30 గంటలకు ఆలయానికి తాళం వేసి ఇంటికి వెళ్ళాడు. గురువారం తెల్లవారుజామున 4 గంటలకు గ్రామానికి చెందిన మెరుగు నరసింహ ఆలయం తలుపు తెరిచి ఉన్నాయని చెప్పాడు. దీంతో ఆలయ పూజారి హుటాహుటిన బయలుదేరి ఆలయంలో లోపలికి వెళ్లి చూడగ బంగారం, వెండి ఆభరణాలు కనిపించలేదు. ఆలయంలో చోరీ జరిగినట్టు గుర్తించిన పూజారి అబ్దుల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**భువనగిరి, మే 15 (నిఘా న్యూస్):** మాజీ మున్సిపల్ చైర్మన్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రె జహంగీర్ జన్మదిన వేడుకలు భువనగిరి మున్సిపల్ పట్టణ వ్యాప్తంగా వైభవంగా నిర్వహించారు. గురువారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ నివాసం వద్దకు చేరుకున్న పార్టీ శ్రేణులు బారులు తీరారు. సన్మానాలతో కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ భువనగిరి మున్సిపల్ పట్టణంలోని తన నివాసం వద్ద తన కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి పట్టణంలోని పలు వార్డులలో పయనమయ్యారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన వివేర హోటల్ లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అండెం సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొని పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భువనగిరి పట్టణంలోని 8వ వార్డు తోపాటు, వార్డు వార్డున మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకల కేకులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కట్ చేసి ప్రజలకు కార్యకర్తలకు పంచిపెట్టారు. గతంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి ఇప్పటికి కూడా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ క్రేజ్ తగ్గలేదని పలువురు చర్చించుకోవడం ఆయనకు ప్రజల్లో ఉన్న పట్టును ఏపాటిదో తెలియజేస్తుంది. ఆయా కార్యక్రమాల్లో పోత్నాక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, ఎనగండ్ల సుధాకర్, ముత్యాల మనోజ్ యాదవ్, బర్రె నరేష్ బింగి నరేష్, సయ్యద్ ముల్తానిషా, గ్యాస్ చిన్న, దాకూరి ప్రకాష్, పిట్టల బాలరాజ్, మాజీ కౌన్సిలర్లు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, దళిత నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. భువనగిరి మున్సిపల్ పట్టణ వాస్తవ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రె జహంగీర్ పుట్టినరోజు సందర్భంగా సాయిబాబా దేవాలయంలో భక్తుల మధ్య తన కుటుంబ సభ్యులతో కలిసి తన పుట్టినరోజు జరుపుకొని భక్తులకు బాటసారులకు అల్పాహారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రతీకగా బొల్లారంను తీర్చిదిద్దుతున్నాం

### ● 15 కోట్ల రూపాయలతో గల్లి గల్లికి సిసి రోడ్లు ● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**బొల్లారం, మే 15 (నిఘా న్యూస్):** పారిశ్రామికవాడగా పేరొందిన బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్దంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి గల్లీలో సిసి రోడ్లు.. అంతర్గత మురుగు నీటి కాలువలు, ఇంటింటికి రక్షిత మంచినీరు అందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**రైల్వే కోడూరు, మే 15( నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ నేపథ్యం లో అన్నమయ్య జిల్లాలోని పుల్లంపేట మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మొత్తంగా రూ. 2,76,054/- ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుల నివాసానికే వెళ్లి పంపిణి చేసిన ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అనంతరం స్వయంగా బాధిత కుటుంబాలను పరామర్శించిడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య పథకాలతో అనేక పేద కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయి.

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందే ఈ మద్దతు ప్రజల పట్ల కూటమి ప్రభుత్వంకు ఉన్న నిబద్ధతకు ప్రతీక. అని పేర్కొన్నారు. యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండటం మా బాధ్యత. బాధితులు త్వరగా కోలుకొని కుటుంబంతో కలిసి సుఖంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం." ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఎం సానుభూతి పరుడుకి మాజీ ఎమ్మెల్యే నివాళులు



**కారేపల్లి, మే15(నిఘా న్యూస్):** కారేపల్లి మండలం మాణిక్యారం కోయగుంపుకి చెందిన సీపీఐ(ఎం)సానుభూతిపరుడు గుండా గాంధీ సంస్మరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈకార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్, సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావులు హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గాంధీ కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాణిక్యారం ప్రాంత రైతులకు కావల్సిన పెట్టుబడి సాయం చేయటంలో గాంధీ ముందుండే వారన్నారు. సాయుధపోరాట యోధుడు కొత్తూరి కృష్ణమూర్తి అల్లుడ్కెన గాంధీ ఎలాంటి భేషాజాలకు లేకుండా అందరితో కలివిడిగా ఉండేవారన్నారు. ఆయన లేని లోటు కుటుంబానికే కాక ఈప్రాంతానికి తీరని నష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డ్కెరక్టర్ కొత్తూరి రామారావు, మాజీ సొసైటీ చ్కెర్మన్ ఈసాల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు భూక్యా రంగారావు, దారావత్ కిషన్, కరపటి సీతారాములు, వ్యాపారవేతలు తుళ్లూరి వెంకటేశ్వర్లు(పత్తిబాబు), కుంచారపు రవి, నాయకులు హన్మకొండ రమేష్, దారావత్ వికాస్, కాటేపల్లి నవీన్, కరపటి లక్ష్మయ్య, పాయం వెంకన్న, చాగంటి వెంకటేశ్వర్లు భూక్యా హుస్సేన్, దారావత్ వస్రాం తదితరులు పాల్గొన్నారు.

# నాదర్గుల్ లో నేటి నుండి లింగమయ్య స్వామి ఉత్సవాలు

### 18న లింగస్వామి మాణిక్యాల దేవీ కళ్యాణం



**బాలాపూర్, మే 15 ( నిఘా న్యూస్):** బాలాపూర్ మండలం నాదర్గుల్ గ్రామంలో కొలువుదీరిన పురాతన దేవాలయంలో ఈనెల 16 నుండి 20 వరకు జరుగనున్న శ్రీశ్రీశ్రీ లింగస్వామి ఉత్సవాలకు అందరూ హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మహేశ్వరం యూత్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వల్లపు సుభాన్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన చేశారు. శుక్రవారం ప్రారంభం కానున్న ఈ జాతరలో సాయంత్రం పుట్ట కప్పే కార్యక్రమం, శనివారం పుట్ట బంగారం తేవడం,దసాయంత్రం లింగస్వామి గంప జాతర, ఆదివారం లింగస్వామి కళ్యాణ మహోత్సవం ఉంటుందని తదుపరి కార్యక్రమాలు, 19న రేణుక ఎల్లమ్మ వేషాలు, ఎల్లమ్మ కథ 20న తొక్కుడు మైలలు, గడపలు కడగటం ఉంటాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం



**బెల్లంకొండ, మే 15 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ స్పెషల్ జిల్లా క్రికెట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్‌ను గురువారం స్థానిక ఎమ్మార్వో అశ్రిపున్నిసా బేగం, ఎస్సై డి. ప్రవీణ్ , తెదేపా రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కె మస్తాన్ షరీఫ్, సర్పంచ్ జ్యోతిసముద్రం ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ డి.ప్రవీణ్ మాట్లాడుతూ మనిషికి క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో ఉండాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. అనంతరం తొలి బాల్‌ను బాట్‌తో ఆడి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత సలాం, మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ, జబ్బర్, తమ్మిశెట్టి సత్యనారాయణ క్రీడాకారులు పాల్గొన్నారు.

# తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఫ్లాగ్ మార్చ్

**తిరుపతి, మే 15(నిఘా న్యూస్):** రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్), ప్రభుత్వ రైల్వే పోలీస్ (జీఆర్‌పీ), ఇతర రైల్వే అధికారులు, రైల్వే మిత్రులతో కలిసి తిరుపతి రైల్వే స్టేషన్‌లో విజయవంతంగా ముగిసిన సైనిక ఆపరేషన్ ఓపరేషన్ సిందూర్ పురస్కరించుకొని ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దేశీయ రక్షణ సాంకేతిక శక్తిని కొనియాడుతూ ఆపరేషన్ సింధూర్ లో పాలుపంచుకున్న ప్రతి ఒక్క సైనికుడికి సాంఘీభావం తెలుపుతూ ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని నినాదాలు తెలియజేస్తూ భారతీయ జాతీయ జెండాను పైకి ఎగరవేస్తూ ఈ ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆర్పిఎఫ్, అశిర్వాధం, ఇన్స్పెక్టర్ జి ఆర్ పి, ఎస్సైలు రాంబాబు, రామకృష్ణ, రత్నమాల,స్టేషన్ మాస్టర్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ మరి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ట్రాన్స్ జెండర్లకు అండగా ఉంటాను

### జోగినీల చౌదరి బిరుదాంకిత కార్యక్రమంలో ఎంపీ కావ్య



**వరంగల్, మే15 (నిఘా న్యూస్):** ట్రాన్స్ జెండర్లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హంటర్ రోడ్ లోని నాని గార్డెన్స్‌లో నిర్వహించిన ఓరుగల్లు శివశక్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చౌదరి బిరుదాంకిత కార్యక్రమానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినంలో కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి చర్యలు చేపడతామన్నారు. ట్రాన్స్ జెండర్ల ఆరోగ్యంతో పాటు వారికి అందాల్సిన పథకాల విషయంలో తన సహకారం ఉంటుందని ఎంపీ తెలియజేశారు. ఆధార్ కార్డులు లేనివారికి ఆధార్ కార్డుల జారీకి చర్యలు, పేరు మార్చుకోవాలని అనుకుంటే చేయవలసిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమంలో మహిళా సమస్యలతో పాటు ట్రాన్స్ జెండర్ల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలియజేశారు. ఈ భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరికి సర్వ అధికారాలు హక్కులు ఉంటాయన్నారు. ట్రాన్స్ జెండర్ల సంఘానికి గుర్తింపు రావాలి అంటే ఎక్కడైతే వెనుకబడుతామే అక్కడే మీ గుర్తింపును పెంచుకోవాలని సూచించారు. ఎన్నికల్లో సైతం పోటీ చేయాలని అప్పుడే తగిన గుర్తింపు ఉంటుందన్నారు. 2019లో ట్రాన్స్ జెండర్ యాక్ట్ అనేది వచ్చిందన్నారు. మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పార్లమెంట్ స్థాయిలో మీ గురించి మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్, నల్గొండ జిల్లాల జోగినిలు పాల్గొన్నారు.

# నేచురల్ ఫార్మింగ్ వైపు..
# రైతులను ప్రోత్సహించాలి



కలెక్టర్ ముజామిల్ ఖాన్



**ఖమ్మం, మే 15(నిఘా న్యూస్):** జిల్లాలో నేచురల్ ఫార్మింగ్ వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యాచురల్ ఫార్మింగ్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. నేచురల్ ఫార్మింగ్ కింద చేపట్టిన కార్యక్రమాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. న్యాచురల్ ఫార్మింగ్‌పై వ్యవసాయ క్లస్టర్ వారీగా చేపట్టిన వివ రాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 35సంవత్సరాల క్రితం నేచురల్‌గా చేసే వ్యవ సాయం ద్వారా వచ్చే పంటలో పోషక విలువలు అధి కంగా ఉండేవని,నేడు ఎరువులు అధికంగా వాడటం వల్ల రైతులకు పెట్టుబడి పెరగడంతో పాటు వచ్చే పంట దిగుబడిలో నాణ్యత ఉండటం లేదని, నేచు రల్ ఫార్మింగ్ పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. మన పూర్వీకులు తిన్న ఆహారంలో ఉన్న పోషక విలువలలో నేడు మనకు కనీసం 20శాతం మించి ఉండటం లేదని అన్నారు. నేచురల్ ఫార్మింగ్ పై విస్తృత ప్రచారం కల్పించి, దీనికి ఆసక్తి కన బరిచిన రైతుల పొలాల దగ్గర ఫీల్డ్ సాయిల్ టెస్టింగ్ చేసే యంత్రాలు తెప్పించుకొని సాయిల్ ప్రొఫైల్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక క్లస్టర్‌లో ఒక క్రాప్, రైతులను వ్యవసాయ విస్తరణ అధికారి ఎంపిక చేసుకొని అక్కడ న్యాచురల్ ఫార్మింగ్ జరిగేలా చూడాలని, 6నెలల తర్వాత పండిన పంటకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దగ్గర ప్రత్యేక ఆర్గానిక్ మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే ప్రత్యేక ఆర్గానిక్ మార్కెట్ వద్ద కేవలం ఆర్గానిక్, న్యాచురల్ పద్ధతు లలో పండిన పంటలు మాత్రమే అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందని, ముందుగా పంట పొలాల దగ్గర పరీక్షలు నిర్వహించి, నేచురల్ పద్ధతిలో సాగు జరిగిందని ధృవీకరించిన తర్వాతే మార్కెట్‌లో అవకాశం కల్పిస్తామని అన్నారు.నేచురల్ ఫార్మింగ్ కు డిమాండ్ వచ్చిన తర్వాత గ్రామాల వారీగా కూడా ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బోరిగామ్‌లో ఘర్షణల నివారణకు యత్నం

ముధోల్ కాంగ్రెస్ ఇంచార్జ్ నారాయణరావు పటేల్



**లోకేశ్వరం, మే 15 (నిఘా న్యూస్):** బైంసా టౌన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసన సభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ మాట్లాడుతూ బుధ పౌర్ణిమ సందర్భంగా ముధోల్ మండలం లోని బోరిగం గ్రామంలో ఏదైతే ఇరువర్గాల మధ్య ఘర్షణ దురదృష్టకరం. ఏది ఏమైనప్పటికీ ఇరువర్గాలు సామరస్యంగా కూర్చొని పరిష్కరించుకొని, అదే రోజు కలెక్టర్, ఎస్పీ రావడం జరిగింది. కలెక్టర్ అక్కడి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అలాగే రేపు రెవెన్యూ మినిస్టర్ మన నియోజకవర్గానికి రాబోతున్నారు. కావున వారి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తానని మాట్లాడారు. వాళ్ళు ఒక వేళ కూర్చొని పరిష్కరించడానికి అవకాశం ఉంటే నా వంతు నేను కూడా ప్రయత్నం చేస్తా వాళ్లకి ఒకటే మనవి చేస్తున్న మనం కలిసి మెలిసి ఉంటే మంచిది కలిసి ఉంటేనే సుఖము ఉందని ఉద్దేశంతో మనం ఎన్నో తరతరాల నుంచి కలిసి ఉంటున్నాం. చిన్నచిన్న విషయంలో రెండు వర్గాల్లో కొంతమంది రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు. ఆ రెచ్చగొట్టే ప్రయత్నాన్ని ప్రోత్సహించకుండా, స్నేహపూరిత వాతావరణంలో ఇరువర్గాల సమక్షంలో ఆ సమస్యను పరిష్కరించుకుందామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, ముత్యం రెడ్డి,గంగారెడ్డి,బషీర్,బంక బాబు,దేవి దాస్, రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం హత్య కేసులో నిందితుడి అరెస్ట్



**చంద్రగిరి, మే15 (నిఘా న్యూస్):** జార?ండ్‌కి చెంది వలస కార్మికులుగా చంద్రగిరిలో పనిచేస్తున్న రాజేష్ నాయక్ కుమార్తె సోనీ కుమారి ని అత్యాచారం చేసి ఆపై హత్య చేసి తప్పించుకుని పారిపోయిన బాల్ కిషోర్ కేర్ ను బుధవారం చంద్రగిరి పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి ఒకటవ తేదీన కుమార్తె సోనీ కుమారి కనబడడం లేదని తండ్రి రాజేష్ నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తుండగా బాలిక సోనీ కుమారి ఎం. కొంగరవారి పల్లి సమీపంలోని జగనన్న కాలనీకి సమీపంలో ఓ గుట్టపై చెట్టు కింద శవమై కనిపించడంతో అప్పటికే బాలకిషోర్ పై అనుమానంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు సూచనల మేరకు చంద్రగిరి డిఎస్పి బి. ప్రసాద్ చురుకైన పర్యవేక్షణలో చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డి తన సిబ్బంది ఎస్సై అనిత, రవీంద్ర నాథ్ , హెడ్ కానిస్టేబుల్ ముని ప్రసాద్, కానిస్టేబుల్స్ మునిరత్నం, పురంధర్, గోపి, లోకనాథం లు కలిసి ముద్దాయి ఆచూకీ కనుగొని సదరు బాల్ కిషోర్ ఖార్వార్ ను బుధవారం అరెస్టు చేశారు. బాలికకు తినుబండారాలు ఆశ చూపి తన తల్లిదండ్రులు నుండి అపహరించి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి అక్కడ ఆమెపై అత్యాచారం చేసిన సందర్భంలో మృతురాలు సోనీ కుమారి ప్రాణాలు కోల్పోయినట్లు వెలుగులోకి వచ్చిందని పోలీసులు తెలిపారు. నిందితున్ని కోర్టుకు హాజరపరిచినట్లు పోలీసులు తెలిపారు. నిందితుని పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు నగదు రివార్డులను డి.ఎస్.పి బి.ప్రసాద్ అందజేసి అభినందించారు.

## అగ్రిగోల్డ్ ఆస్తులను...
# జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలి

- కప్పలబంధంలోని అగ్రిగోల్డ్ వెంచర్‌ను సందర్శించిన బాధితులు
- కల్లూరు ఆర్.డి.ఓకు వినతి పత్రం అందజేత



**ఖమ్మం, మే 15 (నిఘా న్యూస్):** అగ్రిగోల్డ్ వెంచర్లు ఆక్రమణకు గురికాకుండా ప్రభుత్వం జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్ర బాబు డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని కప్పల బంధం వద్ద ఉన్న అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన 290ఎకరాల వెంచర్ ను అగ్రిగోల్డ్ బాధితుల బృందం సందర్శించారు. అనంతరం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కల్లూరు ఆర్.డి.ఓ రాజేంద్ర గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో యర్ర బాబు మాట్లాడుతూ 2014లో అగ్రిగోల్డ్ కంపెనీ మూత పడినప్పటి నుండి నేటి వరకు అగ్రిగోల్డ్ వెంచర్లు ఆక్రమణకు గురైతున్నవని, అపరిచితులు కప్పలబంధం వెంచర్ లో పంటలు పండించు కుంటున్నారని, ప్రభుత్వం అగ్రిగోల్డ్ వెంచర్లను జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 1995లో ప్రారంభించిన అగ్రిగోల్డ్ కంపెనీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో దాదాపు 5 వేల కోట్ల రూపాయలు డిపాజిట్లు వసూలు చేసి పలు వెంచర్లు, కంపెనీలను ప్రారంభించారని తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం వేసిందని విమర్శించారు. బాధితులు ఆందోళన చేయడంతో మేనేజిమెంట్‌ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నవని, తమ కష్టార్జితం నష్టపోయామని, మోసపోయామని కొంతమంది డిపాజిట్ దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన నగదు ఐదు వందల కోట్ల రూపాయల వరకు ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తుల విలువ వెయ్యి కోట్లకు పైగా ఉంటాయని వారన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడి పది సంవత్సరాలు గడిచినా బాధితులకు న్యాయం జరగలేదని, ఇటీవల కాలంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మెమోరాండం ఇవ్వడంతో అగ్రిగోల్డ్ సమస్యపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటిని వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఆ దిశగా నేటి వరకు ఎలాంటి చర్యలు చెపట్టలేదని అన్నారు. వెంటనే అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా కార్యదర్శి ఊరుకోండ రాజు, మైలవరపు లక్ష్మి, కట్ల సతీష్, ప్రకాష్, రాజు, రాజకుమారి, కొప్పుల పామణరావు, సైదులు బి.మురళి, పుష్ప ,జాను, రవి, రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు భూమి పూజ

ఐదు కోట్ల సిఎస్ఆర్ ఫండ్స్ తో నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించిన మంత్రి సురేఖ



**వరంగల్, మే 15 (నిఘా న్యూస్):** వరంగల్ బల్దియా పరిధి 27వ డివిజన్ కృష్ణ కాలనీలో సిఎస్ఆర్ నిధులతో అరవిందో ఫార్మా కంపెనీ సహకారంతో ఐదు కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల భవనానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ.ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, కార్పొరేటర్ లు చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత బస్వరాజు కుమార స్వామి, సురేష్ జోషి, అరబిందో ఫార్మా డైరెక్టర్ సదానంద రెడ్డి తదితరులు.

## ఉప్పల్ ఓయోలో యువకుడి ఆత్మహత్య



**ఉప్పల్, మే 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లోని ఉప్పల్ వార్డు కార్యాలయం ఎదురుగా ఉన్న ఓయో టౌన్ హౌస్ చే సిగ్మా అనే హోటల్‌లో చిన్న కందుకూరు యాదగిరిగుట్ట కు చెందిన ఎర్ర జగదీష్ కుమార్ (23), ఈనెల 12 తేదీన ఓయో హోటల్ రూమ్ తీసుకుని సీలింగ్ ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు పాల్పడి మూడు రోజులు కావచ్చనని, మృతదేహం కుళ్లిన స్థితిలో ఉంది. ఈనెల 5వ తేదీన యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ అని ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు. ఆత్మహత్యకు గల కారణాలు చేయాల్సి ఉంది ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యాదగిరిగుట్టను సందర్శించిన ప్రపంచ సుందరీ మణులు

సుందరీమణులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే బీర్ల



**యాదగిరిగుట్ట, మే 15 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టను గురువారం ప్రపంచ సుందరిమణులు సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా సుందరీమణులకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ విశిష్టతను ఎల్ఈడి స్క్రీన్ లో చూసారు. ఆలయ విశిష్టతను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సుందరీమణులకు స్వాగతం పలికినట్లు తెలిపారు. ఆ తర్వాత బ్యాటరీ వాహనాలలో మాడవీధులకు చేరుకొని అఖండ దీపానికి నెయ్యిని సమర్పించారు. అనంతరం కోలాటాలు, నృత్యాల మధ్య ఆలయంలో చేరుకున్నారు. ఆలయంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు లడ్డు ప్రసాదాన్ని స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం మాడ వీధులలో శిల్పకట్టడాల వద్ద సుందరీమణులు ప్రత్యేక ఫోటోలను తీసుకున్నారు.

## నత్త నడకన ముసరాంబాగ్ వంతెన పనులు

రెండేళ్లయినా పూర్తికాని పనులతో ప్రజలకు ఇబ్బందులు



**అంబర్‌పేట, మే 15(నిఘా న్యూస్):** మూసారాంబాగ్ వంతెన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ అధికారులను కోరారు. గురువారం ఆయన మూసారాంబాగ్ వంతెన వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా మూసారాంబాగ్ వంతెన పనులు నత్త నడకగా సాగుతున్నాయని ఆరోపించారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న వంతెన పనులను అధికారులు పూర్తి చేయడం లేదని, దీనివల్ల మరిన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వంతెన పనులను త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# త్వరలో ఖమ్మం మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం

● రామచంద్రయ్య నగర్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన ● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, మే 15(నిఘా న్యూస్):** నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఫైనల్ చేసి ప్రభుత్వంచే ఆమోదింప చేసుకుంటామని శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో టి.యు.ఎఫ్.ఐ. డి.సి. నిధులు 72 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించిన భూ సమస్యల అంశాలను అదనపు కలెక్టర్,మున్సిపాలిటీకి సంబంధించిన అంశాలను కమీషనర్ బాధ్యత తీసుకొని పరిష్కరించాలని అన్నారు.ఖమ్మం నగర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ త్వరలోనే ఆమోదించడం జరుగుతుందని, ఫైనల్ చేసే ముందు ప్రజాప్రతినిధులను సంప్రదిస్తామని అన్నారు.ఖమ్మం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిన తర్వాత పెండింగ్ భవన నిర్మాణాలు అనుమతులు త్వరగా జారీ చేయాలని అన్నారు.ప్రభుత్వ భూములను రక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. నగర అభివృద్ధికి మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.నగరంలో పేద ప్రజలకు మధ్య తరగతి వారికి ఏం కావాలో ఒక్కొక్కటిగా పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని, ప్రశాంతమైన ప్రగతి సాధించిన ఖమ్మంను తయారు చేస్తామని అన్నారు.పేదలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు చేస్తూ అభివృద్ధి పనులను కూడా ఎక్కడ వెనకాడకుండా పూర్తి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామని, వచ్చే వారం నాటికి డ్రాఫ్ట్ నోటి ఫికేషన్ వెలువడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58 ప్రకారం పట్టాలు సంబంధించి రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ వెరిఫికేషన్ చేస్తున్నామని, ఇది పూర్తయిన తర్వాత ప్రత్యేక రెవెన్యూ క్యాంపెయిన్ నిర్వహించి అర్హులకు ఇంటి పట్టాలు, హౌస్ నెంబర్ కేటాయిస్తామని అన్నారు.ప్రభుత్వ భూముల సంరక్షణకు కూడా కోర్టు ఆదేశాల ప్రకారం ఏడి సర్వే అండ్ ల్యాండ్ అధికారులతో ప్రత్యేకంగా సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూములు ఆక్రమణకు గురైనట్లు సమాచారం అందిందని, రేపటి వరకు దానిని స్వాధీనం చేసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పూనుకొల్లు నీరజ,డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహారా, స్థానిక కార్పొరేటర్ ప్రశాంతి లక్ష్మి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య



**ఉప్పల్, మే 15 (నిఘా న్యూస్):** ఆర్థిక ఇబ్బందుల వల్ల ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం స్టేషన్ ఘన్పూర్ మండలం పెండ్యాల గ్రామానికి చెందిన బండి కృష్ణ (20) డ్రైవర్ గా పని చేస్తూ బంజారాహిల్స్ లో నివాసం ఉంటున్నాడు. ఈనెల 12వ తేదీ మధ్యాహ్నం ఉప్పల్ మెట్రో స్టేషన్ ఎల్బీనగర్ బస్ స్టాప్ వద్ద పురుగుల మందు తాగి స్పృహ కోల్పోయి మాట్లాడలేని నడవలేని పరిస్థితిలో ఉండడంతో 108 లో చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తన అన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తమ్ముడు బండి సాయి పోలీసులకి ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com